# కరీంనగర్ వార్త

గురువారం 17, నవంబర్ 2022 | 16 పేజీలు




## శాంతి భద్రతల రక్షణ దిశగా పోలీసు శాఖ పటిష్టం



రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ

16లో...

## వైద్యరంగంలో ముందడుగులు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రంలో నూతన వైద్య కళాశాలలు ఏర్పాటు చేయడంతో వైద్యరంగంలో ఒక అడుగు ముందుకు వేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్రంలో నూతన జిల్లాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, త్వరతగతిన అర్హులైన ప్రతి ఒక్కరికి త్వరగా చేరాలని, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు మధ్య సమన్వయ లోపం లేకుండా, ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరగా పూర్తి కావాలనే ఉద్దేశంతో సిఎం కేసిఆర్ నూతన జిల్లాలు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.అంతే కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి విద్యా, వైద్యం ఉచితంగా అందాలనే ఆలోచనలతో గురుకులాలు, మైనార్టీ పాఠశాలలు తదితర పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేశారు.

- జిల్లా ఏర్పాటుతోనే జగిత్యాలకు వైద్య కళాశాల
- ఇతర ప్రాంతాల నుండి విద్యార్థులు రాక
- మెడికల్ కళాశాల ప్రారంభం
- ఆనందం వ్యక్తం చేస్తున్న జిల్లా వాసులు

2 లో..



## అమ్మకు కడుపుకోత



### ప్రైవేటు దవాఖానాల్లో శస్త్ర చికిత్సతో అధిక కాన్పులు

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** అమ్మలకు కడుపుకోతలు ఆగడం లేదు. సాధారణ ప్రసవాలకే అధిక ప్రాధాన్యతను డాక్టర్లకు ప్రైవేటు హాస్పిటల్స్ యాజమాన్యాలకు ప్రభుత్వం పదేపదే చెబుతోంది. అయినా ప్రైవేటు హాస్పిటల్స్ యాజమాన్యాలు వీటిని పెడచెవిన పెడుతున్నాయి. గతంలో 20 సంవత్సరాల క్రితం ఇవే ప్రైవేటు హాస్పిటల్‌లో 80 శాతం వరకు సాధారణ కాన్పులే చేసేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి ప్రైవేటు ఆసుపత్రిలో కనిపించడం లేదు. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు ప్రభుత్వ దవాఖానాల్లో సాధారణ కాన్పులు 50 శాతం, “సి” సెక్షన్ ఆపరేషన్లు 50 శాతంగా ఉన్నాయి. అలాగే జిల్లాలోని 19 ప్రైవేటు ఆసుపత్రుల్లో 80 శాతం ‘సి’ సెక్షన్ ఆపరేషన్లు జరుగుతున్నాయి. 20 శాతం సాధారణ ప్రసవాలు జరిగాయి. కాసుల కోసమే ప్రైవేటులో ఎడాపెడా అమ్మలకు కోతలు కోసేస్తున్నారు. సర్కారుతో పోల్చుకుంటే ప్రైవేటులో సౌకర్యాలు కాస్త మెరుగ్గానే ఉంటాయి. అయినా ప్రైవేటు హాస్పిటల్స్ ‘సి’ సెక్షన్ ఆపరేషన్ల వైపే మొగ్గు చూపుతున్నారు.

2వ పేజీలో...



రాష్ట్ర డీజిపి మహేదర్‌రెడ్డి

## సేవా కార్యక్రమాల్లో జిల్లా పోలీస్ అధికారుల పరితీరు భేష్

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :** సేవా కార్యక్రమాల్లో కుమ్రం భీం ఆసిఫాబాద్ పోలీసుల అధికారులు పనితీరు బాగుందని డీజిపి మహేందర్‌రెడ్డి కొనియాడారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో జిల్లాలోని పోలీసు అధికారులతో నిర్వహించిన సమీక్షలో పాల్గొని మాట్లాడారు.

2 లో..

## తీరని ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితుల కథ

- అందరి నోట అదే మాట
- స్పందన లేని జాబ్స్ మాఫియా

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్‌ఎఫ్‌సిఎల్) బాధితుల కథ తీరని కథగా తయారైంది. ఉద్యోగాల కోసం నిరుద్యోగుల నుంచి కొందరు దళారులు వందల మంది నుంచి ఒక్కొక్కరి నుంచి లక్షల రూపాయల చొప్పున కోట్లాది రూపాయలు వసూలు చేసి అమాయక యువకులను నమ్మించి మోసం చేశారు. దళారులు మాయ మాటలతో ఇళ్లు గుల్ల చేసుకున్న యువకులు ఉద్యోగం లేక, చేయడానికి మరో పనులు కూడా లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉద్యోగాల కోసం నమ్మి మోసపోయిన కార్మికులు కేవలం ఏడాది కాలం మాత్రమే అది హమాలీ పని అని తేట తెల్లం అయ్యాక ఆ యువకులు తీసుకున్న డబ్బులు తిరిగి వాపస్ చెల్లించాలని ఆందోళన చేశారు. ఈ క్రమంలో కొందరు ఆత్మహత్య యత్నాలు కూడా చేశారు.

16వ పేజీలో...



# వైద్యరంగంలో ముందడుగులు

మొదటి పేజీ తరువాయి...

సిఎం కేసిఆర్ మొదట చెప్పిన విధంగానే జగిత్యాలకు మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తానని తెలిపి మొదటి దఫాలోనే జగిత్యాలకు మెడికల్ కళాశాల అనుమతులు ఇచ్చి,జగిత్యాలలోని కరీంనగర్ రోడ్‌లో గల ధరూర్ క్యాంపులో ఏర్పాటుకు అనుమతులు పొందారు. ప్రభుత్వం మెడికల్ కళాశాల ఈ సంవత్సరం ప్రారంభించాలని నిశ్చయించు కొనడంతో ధరూర్ క్యాంపులో ఉన్న గోదాములను రూపాయలు 50 లక్షలు వెచ్చించి తాత్కాలిక మరమ్మత్తులు చేసి మంగళవారం హైదరాబాద్‌లో ప్రగతి భవన్ నుండి వర్చువల్ గా సిఎం కేసిఆర్ జగిత్యాల మెడికల్ కళాశాలను ప్రారంభించారు. జగిత్యాలలో మెడికల్ కళాశాల ఏర్పాటుతో ఈ ప్రాంతం ఒక అడుగు ముందుకు వెళ్లి నట్లు జిల్లా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.కాగా నూతనంగా ఏర్పాటైన మెడికల్ కళాశాలలో 150 సీట్లు అనుమతితో ప్రారంభం అయింది. ఇప్పటికి 97 మంది వైద్య విధ్యార్థులు కళాశాలలో జాయిన్ కాగా ఇద్దరు కౌన్సిలింగ్‌లో ఇతర ప్రాంతాలకు వెళ్లారు. కాగా 95 మంది విద్యార్థులు జాయిన్ కాగా మంగళవారం రాత్రి వరకు రెండవ కౌన్సిలింగ్‌లో 21 విద్యార్థులు జాయిన్ కాగా ఇప్పటికి 116 మంది వైద్య విద్యార్థులు అనుమతులు పొంది ఉన్నారు.ఇప్పటికే కళాశాలకు ఫ్యాకల్టీలు పూర్తిస్థాయిలో వచ్చి ఉన్నారు. బాలికలకు, బాలురకు వేరు వేరు వసతి గృహాలు ఏర్పాటు చేసినారు.కాగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైద్య విద్యను అభ్యసించాలంటే ఎంత ఖర్చుతో కుడున్నది.ఎంసెట్‌లో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు మాత్రమే సీట్లు వచ్చేవి. వైద్య విద్య చదువు కోవాలనుకున్న వారు రష్యా,ఫిలిప్పిన్, ఉక్రేయిన్, చైన, ఆస్ట్రియా తదితర దేశాలకు వెళ్లి లక్షలలో ఫీజులు కట్టి వైద్య విద్యను చదువుకునేవారు. ఆర్థిక స్థోమత లేని విద్యార్థులు డిగ్రీ, ఫార్మసి, ఇంజనీరింగ్ తదితర కోర్సులు ఎన్నికోని చదువుకునేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినంకా సిఎం కేసిఆర్ నూతన జిల్లా లను ఏర్పాటు చేసి జిల్లాకో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తానని తెలిపి అందులో భాగంగానే మంగళవారం 8 నూతన మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేశారు.ఇప్పటికే రాష్ట్రంలో 16 మెడికల్ కళాశాలలు ఉండగా త్వరలో ఇంకా 17 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేస్తానని తెలువడంతో వైద్య విద్య చదువాలనుకుంటున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణలో వైద్యరంగం ముందుండి ప్రతి ఒక్కరికి సూపర్ స్పెషాలిటి వైద్యం అందనుంది.దీంతో జగిత్యాల జిల్లా ప్రజలకు సూపర్ స్పెషాలిటి వైద్యం అందడంతో పాటు, ఈ ప్రాంత విద్యార్థులకు వైద్యను అభ్యసించడానికి ఎంతో అనుకులంగా ఉంటుందని , మెడికల్ కళాశాల ఏర్పాటుతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందడానికి ఎంతో అనుకులంగా ఉంటుందని పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఇతర ప్రాంతాల నుండి వచ్చి కళాశాలలో జాయిన్ కాగా నూతన వైద్య విద్యార్థుల అభిప్రాయాలు ప్రభాతవార్త తెలుసుకోవడం జరిగింది.

**వైద్య విద్యార్థుల మాటలలో...**

**ఎంతో సంతోషంగా ఉంది..: దినా లివ్య, సుల్తానాబాద్**



వైద్యరాలు కావాలని నాకు ఎక్కువగా కోరిగా ఉండేది, అది సాధ్యం అవుతుందో కాదోనని అనేక మార్లు భాద పడేదాన్ని ఇతర దేశాలకు వెళ్లి వైద్య విద్య అభ్యసించేంతంగా అవకాశం లేకుండే నేడు దగ్గరి ప్రాంతంలోనే వైద్యకళాశాల ఏర్పాటు ఇక్కడే నాకు సీటు రావడంతో ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.





**నా కోరిక నెరవేరింది..: పోరెడ్డి వర్ష, వరంగల్**



వైద్య విద్యను అభ్యసించాలని నాకు ఎంతో కోరిక ఉండేది ఆ కోరిక నేడు నెరవేరింది, ఉచితంగానే మన ప్రాంతంలోనే సీటు రావడం, నేను మరచిపోలేని విషయం శ్రద్ధతోని చదువుకొని తెలంగాణ ప్రజలకు వైద్యురాలిగా సేవ చేయాలని నాకు కోరికా ఉందన్నారు.

**పేద ప్రజలకు సేవ చేస్తా.. ఆనంద్ దీపిక, కరీంనగర్.**



కార్డియాలజిస్ట్‌గా చదువుకొని ఉన్నత మార్కులు సాధించి తెలంగాణ ప్రజలకు సేవచేస్తానని,రాష్ట్రంలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేయడంతో డబ్బులు ఖర్చు లేకుండా ఉచితంగా వైద్య విద్యను అభ్యసించడం ఎంతో గర్వంగా ఉన్నదని పేర్కొన్నారు.

**చాల సంతోషంగా ఉంది... గుండే అవినాష్, హైద్రాబాద్**



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో, నూతన జిల్లాలు కావడం సిఎం కేసిఆర్ నూతన జిల్లాలను ఏర్పాటు అందులో మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయడంతో ఇతర రాష్ట్రాలకు వెల్లకుండా మన తెలంగాణలోనే ఉండి వైద్య విద్యను అభ్యసించడం ఎంతో సంతోషంగా ఉన్నదన్నారు.

**నా కళ నెరవేరింది... జాజల్ నమృత, అదిలాబాద్**



నాకు వైద్యురాలు కావాలని నాకు ఎంతో ఇష్టం కాని ఇతర దేశాలకు వెళ్లి చదువుకోనే స్తోమత మాకు లేకుండే ఇపుడు నూతనంగా వైద్య కళాశాలలు ఏర్పాటు చేయడంతో నాకళ నేర వేరింది. డాక్టర్‌ను అయినంక ఈ ప్రాంత ప్రజలకే వైద్య రాలిగా సేవచేస్తాను.

**తెలంగాణ ప్రజలకే వైద్య సేవలు చేస్తా... కనుకం విశాల్, హైద్రాబాద్**



న్యూరో సర్జన్ డాక్టర్‌గా విద్యను అభ్యసించి ఈ ప్రాంత ప్రజకే సేవచేస్తాను. ఈ కళాశాలలో సీటు రావడం నా దృష్టం ఈ ప్రాతం చాల బాగుంది. ఇతర దేశాలకు వెల్లకుండా ఇక్కడే వైద్య విద్యను చదువు కోవడంతో మా ఇంట్లో అందరికి అనందంగా ఉంది.

**స్వగ్రామంలో చదువుకోవడం నా అదృష్టం: బొల్ల సుష్మ, జగిత్యాల**



స్వగ్రామం జగిత్యాలలో వైద్య విద్యను అభ్యసించడం ఎంతో సంతోషంగా ఉందని, నేను నమ్మలేక పోతున్నాను, జగిత్యాలలో మెడికల్ కళాశాల ఏర్పాటు కావడం అందులో నాకు సీటు రావడం అనేది నాధృష్టంగా బావిస్తున్నాని అన్నారు. వైద్యురాలిగా ఈ ప్రాంత ప్రజలకే సేవ చేస్తానని పెర్కొన్నారు.

# అమ్మకు కడుపుకోత

మొదటి పేజీ తరువాయి...

కలెక్టర్ ఆధ్వర్యంలో వైద్యులతో సమావేశాలు నిర్వహించి సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని అధికారులు ఆదేశాలు ఇస్తున్న ఫలితం మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు (320) ప్రసవాలు జరుగగా అందులో(260) శస్త్ర చికిత్సల ద్వారానే కాన్పులు చేశారంటే పరిస్థితి ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. సెప్టెంబర్ నెలలో వివిధ దవాఖానాల్లో (251) ప్రసవాలు జరుగగా అందులో(224) శస్త్ర చికిత్సల ద్వారానే చేయడం గమనార్హం.(27) మాత్రమే నార్మల్ డెలివరీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో గత 7 నెలలో ఏప్రిల్ నుండి అక్టోబర్ వరకు సాధారణ కాన్పులు(505) జరిగాయి. శస్త్ర చికిత్సలు 347 చేశారు. అదే ప్రైవేటు ఆసుపత్రుల్లో 7 నెలల కాలంలో సాధారణ కాన్పులు (296), శస్త్ర చికిత్సల ద్వారా (1501) కాన్పులు చేశారు. అవసరం లేకున్నా అమ్మలకు 'సి' సెక్షన్ ఆపరేషన్లు చేయడం ద్వారా తల్లి బిడ్డా ఆరోగ్యంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం పలు ఆదేశాలు జారీ చేసింది. మొదటి కాన్పు ఖచ్చితంగా ప్రభుత్వ ఆసుపత్రులలో జరగాలని ఒకవేళ ప్రైవేటు హాస్పిటల్‌కి వెళ్తే తప్పకుండా సాధారణ ప్రసవం చేయాలి. ఈ విషయమై ప్రతినెలా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని చెబుతున్నారు. కొందరు వైద్యులు మరియు ప్రభుత్వ హాస్పిటల్స్ యాజమాన్యాలు పట్టించుకోవడం లేదు.

**సాధారణ కాన్పుకే ప్రాధాన్యత ఇవ్వాలి...:**



ప్రైవేటు హాస్పిటల్స్ ధనార్జనే కాకుండా ప్రజల ప్రాణాలను సైతం పట్టించు కోవాల్సిన బాధ్యత వైద్యులపై ఉంది. మొదటిది తప్పనిసరిగా సాధారణ కాన్పు చేయడానికి వైద్యులు ప్రయత్నించాలి. అత్యవసర మైతే నే ఆపరేషన్ చేయాలి. అలాగే ప్రైవేటులో 70 శాతం వరకు సాధారణ ప్రసవాలు ఉండాలి. కానీ ప్రైవేటు హాస్పిటల్స్ అందుకు భిన్నంగా 86 శాతంగా శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. ఈ విషయంపై ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం. ప్రతినెలా మీటింగ్‌లో మంత్రికి అన్ని ప్రైవేటు హాస్పిటల్ వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. ప్రైవేటు ఆసుపత్రులను ప్రతినెలా పర్యవేక్షిస్తూ వారికి శస్త్ర చికిత్సలు లేకుండానే సాధారణ కాన్పులు చేయాలని చెబుతున్నారు అని రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు తెలిపారు.

## సేవా కార్యక్రమాల్లో జిల్లా పోలీస్ అధికారుల పరితీరు భేష్

**- రాష్ట్ర డీజిపి మహేదర్‌రెడ్డి**

మొదటి పేజీ తరువాయి...





పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజలతో మమేకం అవుతూ సేవలందరిస్తు ముందుకెళ్లడం శుభ పరిణామమని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉచిత కంటి వైద్య శస్త్రచికిత్సలు, ఉచిత కృత్రిమ కాళ్ల మార్పిడితో పాటు ఉచిత మెగా మెడికల్ క్యాంపులు నిర్వహించడం పట్ల పోలీసు అధికారులను అభినందించారు. మావోయిస్టులను ఎదుర్కోవడంలో జిల్లా పోలీసు వ్యవస్థ సఫలీకృతం అయిందని తెలిపారు. ఆదివాసి సమ్మేళనాల పాత్ర ఎంతో గణనీమైందని జిల్లాలో సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు సంఘ విద్రోహ శక్తులను అరికట్టడంలో జిల్లా పోలీసు పాత్ర హర్షించదగిందని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ డీజీపిని శాలువా కప్పి సన్మానించారు. ఈ సమావేశంలో ఏఎస్పి అడ్మిన్ అచ్చేశ్వర్, డీఎస్పిలు శ్రీనివాస్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కావాలి

**కేయూ వీసీ ఆచార్య టి.రమేష్**

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు16 ప్రభాతవార్త :**

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కావాలి అని కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ క్రీడాప్రాంగణంలో రెండురోజుల కాకతీయ యూనివర్శిటీ ఇంటర్ కాలేజియేట్ అథ్లెటిక్స్ పోటీలను ప్రారంభించి అనంతరం క్రీడాకారులనుద్దేశించి మాట్లాడారు. ప్రతీ క్రీడాకారుడు అట్టి కృషి చేయాలని, విశ్వవిద్యాలయం పేరు ప్రతిష్టలను పెంచాలని, మానసిక ఆరోగ్యంతోపాటు శారీరక ఆరోగ్యంకూడా ముఖ్యం అని అన్నారు. నేడు జరిగిన మహిళ 1500మీటర్ల పరుగు పందెం పోటీలో విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల ఎం కావ్య మొదటిస్థానం, ఖమ్మం ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్‌కుచెందిన షైక్ సమీన్ రెండవ స్థానం, మూడవస్థానంలో మంచిర్యాల్ సీవీ.రామన్ కళాశాలకు చెందిన జె.హాని, పురుషుల 1500మీటర్ల పరుగుపందెం పోటీలో ఖమ్మం ఎస్ఆర్ అండ్‌బిజీఎన్ఆర్‌కు చెందిన వి.రాజు, వి.జ్ఞానేశ్వర్ మొదటి, రెండవ స్థానంలో ఉండగా ఆదిలాబాద్ మహర్షి డిగ్రీ కాలేజికి చెందిన ఎస్.వంశీ ఉన్నారు. వందమీటర్ల పురుషుల పరుగుపందెంలో మంచిర్యాల వికాస్ డిగ్రీ కాలేజికి చెందిన పీఎస్ అభిలాష్ మొదటిస్థానం, మణుగూరు కు చెందిన బి.రాము, బి.అనిల్ రెండవ, మూడవస్థానంలో ఉన్నారు. అదేవిధంగా వందమీటర్ల మహిళ పరుగుపందెంలో ఖమ్మంకు చెందిన వి.సంధ్య మొదటిస్థానం, ఆదిలాబాద్ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలకు చెందిన కె.జంగాబాయి రెండవస్థానం, మూడవస్థానంలో ఖమ్మంకు చెందిన టి.శ్రీవిద్య ఉన్నట్లు క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సవితాజ్యోత్స్న, ఆచార్య వి.రమేష్‌రెడ్డి, జి.సునీల్‌రెడినడ, డాక్టర్ సురేందర్, డాక్టర్ వెంకన్న, సోమన్న, రవీందర్, కిరణ్‌కుమార్, పి.భాస్కర్, టి.శ్రీదేవి పాల్గొన్నారు. ఉమ్మడి మూడు జిల్లాల నుంచి 300మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు ఆచార్య సురేష్‌లాల్ తెలిపారు.

## సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**జిల్లా కలెక్టర్ కె. శశాంక**



**మహబూబాబాద్, నవంబర్ 16, ప్రభాతవార్త:**

అనునిత్యం ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా శ్రమిస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా జర్నలిస్టులు నిలుస్తున్నారని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జర్నలిస్టులను అభినందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమని నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలికి తీసి వాటి పరిష్కారానికి చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో మూల స్థంభాలుగా నిలుస్తున్నారని కలెక్టర్ తెలిపారు.

# బాలల హక్కులపై ఓపెన్ హౌస్


పాలకుర్తి, ప్రభాతవార్త.

బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా బుధవారం పాలకుర్తి మండలం జిడినగర్ గ్రామ పంచాయతీలో ఓపెన్ హౌస్ నిర్వహించారు. నవంబర్ 14 నుంచి 20 వరకు ప్రతీ సంవత్సరం చైల్డ్ లైన్ బాలల హక్కులపై అవగాహన సమావేశాలను నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగానే పెద్దపల్లి చైల్డ్ లైన్ జిల్లా కో ఆర్డినేటర్ ఉమాదేవి ఆధ్వర్యంలో జిడినగర్‌లో ఈ కార్యక్రమం చేపట్టారు. పిల్లలతో బిక్షాటన చేయించడం నేరమని, బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలను వివరించారు. ఎక్కడైనా బాలల హక్కుల భంగం కలిగితే తమ దృష్టికి తీసుకు




రావాలని, లేదంటే చైల్డ్ లైన్ 1098కు సమాచారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర సమ్మయ్య మాట్లాడుతూ జిడినగర్ గ్రామ పంచాయతీ పరిధిలో బాలల హక్కు లకు ఎలాంటి భంగం కలకుండా చర్యలు తీసు కుంటామని అన్నారు. పిల్లలకు బిక్షాటన చేయించకుండా చూస్తామని, బడీడు పిల్లలు పాఠశా లలకు వెళ్లేలా తల్లి దండ్రులకు సూచి స్తామని సమ్మయ్య చెప్పారు. కార్యక్రమంలో బసంతనగర్ ఎఎస్ఐ రాజయ్య, ఐసిడిఎస్ సూపర్ వైజర్ జమున, పిహెచ్‌సి సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్స్ స్రవంతి, శారద, రజిత, ఆశా వర్కర్లు, చైల్డ్ లైన్ సిబ్బంది రేణికుంట్ల సతీష్, సంతోష్ తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు



## ఐత్‌పల్లి పాఠశాలలో చిల్డ్రన్స్‌డే వేడుకలు

### ఫాతిమానగర్ అడోరేషన్ అధ్వర్యంలో నిర్వహణ

పెగడపల్లి - ప్రభాతవార్త :



ఫాతిమానగర్ అడోరేషన్ సొసైటి కరీంనగర్ అధ్వర్యంలో మండలంలోని ఐత్‌పల్లి పాఠశాలలో బుధవారం ఘనంగా చిల్డ్రన్స్‌డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకార్మిక వ్యవస్థకు వ్యతిరేఖంగా, అక్ష్యరాస్యత పట్ల అవగహన కలిగే విధంగా ప్ల కార్డులతో విద్యార్థులు గ్రామంలో ర్యాలీ తీసారు. పాఠశాలలో పలు ఆటలపై క్రీడా పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి యుకే నుండి వచ్చిన వికోర్టియ బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఫాతిమానగర్ అడోరేషన్ కరీంనగర్ డైరెక్టర్ ప్రీతి, ప్రధానోపాధ్యాయులు సునీల్‌కుమార్, ప్రతినిధులు దీప్తి, మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అక్రమాలకు చెక్ పెట్టేది పాత్రికేయులే

### వైస్ ఎంపీపీ బుర్ర వీరస్వామిగౌడ్

ఎలిగేడు,ప్రభాతవార్త :



సమాజంలో జరిగే అవినీతి అక్రమాలు తమ కలంతో బయటకు తీసి ప్రజలకు తెలియజేసేది పాత్రకేయులేనని ఎలిగేడు వైస్ ఎంపీపీ బుర్ర వీరస్వామిగౌడ్ అన్నారు. బుధవారం జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా పాత్రికేయులకు వీడియో సందేశం పంపుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా నిస్వార్థంగా పనిచేస్తూ తమ కళాలకు పదును పెట్టి దేశంలో జరిగే అవినీతి అక్రమాలకు ప్రజలకు నిజాలను చెప్పి చైతన్యవంతం చేసేది పాత్రికేయుల పాత్ర గొప్పదన్నారు. ఎక్కడ ఏ సంఘటన జరిగినా ముందు వరుసలో పాత్రికేయలే ఉంటారని ప్రభుత్వాలు వారి పాత్రలను గుర్తించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## మృతుడి కుటుంబానికి నిత్యవసర

### సరుకులు అందజేత

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం లాలపల్లె గ్రామానికి చెందిన బత్తిని వీరయ్యగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో బుధవారం ఏగోలపు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు వారి కుటుంబాన్ని పరామర్శించి బియ్యం నెలకు సరిపడా నిత్యవసర సరుకులను అందజేశారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు మా ట్రస్ట్ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బద్దం తిరుపతిరెడ్డి, బత్తిని కిష్టయ్య గౌడ్, మార్క శ్రీనివాస్‌గౌడ్, గంగయ్య, లచ్చయ్యగౌడ్, బత్తిని రాజేశం, మహేష్, కుమార్, వినయ్, రంజితులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి సిఎం కెసిఆర్ కృషి

### - ఎంపిపి జక్కుల ముత్తయ్య

ముత్తారం, ప్రభాతవార్త.



రైతు సంక్షేమానికి సిఎం కెసిఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారని ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య అన్నారు. మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన సర్పంచ్ సముద్రాల రమేష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళారులను నమ్మి రైతులు మోసపోకుండా ఉండేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటను కొనుగోలు చేస్తుందని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం ఇచ్చే మద్ధతు ధర పొందాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి అల్లం తిరుపతి, ఎపిఎం పద్మ తదితరులున్నారు.

## ప్రజలను చైతన్యవంతులను

### చేయడంలో జర్నలిస్టు పాత్ర కీలకం

#### ఎంపీపీ,ఎంపీడీవో

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



ప్రజలను చైతన్యవంతుల్ని చేయడంలో పాత్రికేయుల పాత్ర కీలకమని ఎంపీపీ నూనెటి సంపత్, ఎంపీడీవో రామ్మోహన్‌చారి అన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో బుధవారం రోజున జాతీయ పత్రికా దినోత్సవ కార్యక్రమాన్ని ఎంపీపీ నూనేటి సంపత్,ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిష్టులు నిర్భయంగా అవినీతిని బట్టబయలు చేయడంలో కీలకపాత్ర వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గోవర్ధన్,ఇంచార్జ్ ఎఇ జగదీష్,మండల పరిషత్ పర్యవేక్షకులు పోలు సురేష్,సర్పంచ్‌లు ఆడేపు శ్రీదేవి రాజు,దొమ్మటి శ్రీనివాస్,తెరాస విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి గూడెపు కిరణ్, పాత్రికేయులు రావి కోటేశ్వర్,బాలె శివప్రసాద్,సోన్నాయి టెంకం చంద్రమౌళి, దుర్గం మల్లేష్, మేకల మల్లేష్, శ్రీమంతుల కొండల్, జీలుకర రమేష్, బండెల శ్రీనివాస్,బెజ్జాల ప్రభాకర్, పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని

### తనిఖీ చేసిన ఎంపీపీ

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మంగపేట గ్రామపంచాయతీ పరిధి తేనుగుపల్లి గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారము మండల అధ్యక్షుడు నూనేటి సంపత్‌యాదవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సెంటర్లో ఉన్న రికార్డులను పరిశీలించి విద్యార్థిని,విద్యార్థుల హాజరు పట్టిక పరిశీలించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బుర్ర సదానందం,ఉపాధ్యాయులు చంద్రకళ,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట అయ్యప్ప దేవాలయంలో

### మండల పూజలు ప్రారంభం

జమ్మికుంట, ప్రభాత వార్త:



అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పూజ మహోత్సవాలు బుధవారం జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం నుండి వచ్చే నెల డిసెంబర్ 26 వరకు మండల కాలం పాటు ఈ పూజలు శబరిమల కార్యక్రమాలను అనుసరించి ప్రతి ఏటా నిర్వహిస్తుంటారు. సుప్రభాత సేవతో మొదలైన ఈ కార్యక్రమాలు లక్ష్మి గణపతి పూజ, నవగ్రహ హోమం, నక్షత్ర కలశ స్థాపన బలిహరణ స్వామివారికి నవవిధ అభిషేకాలు నిర్వహించారు. గురుస్వామి సిరిమల్ల జయేందర్ ధ్వజారోహణ దావించి కార్యక్రమాలను ప్రారంభించారు. ప్రధాన అర్చకులు గోపవర్తి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం. స్వామి, ప్రతాప్ రెడ్డి, భాస్కర్, రాజేంద్ర ప్రసద్, సహారా శ్రీను, మురళి, జగదీశ్వర్, వెంకట్ రెడ్డి, అశోక్, దామోదర్, గురు స్వాములు పాల్గొన్నారు. మండల కాలం పాటు నిత్యం దేవాలయంలో లక్ష్మి గణపతి హోమం జరుగుతుందని, స్వాములకు బిక్ష ప్రారంభించినట్లు ఆలయ అధ్యక్షులు జయేందర్ గురుస్వామి తెలిపారు.

## మాజీ సర్పంచ్ బోయిని తిరుపతికి

### కొవ్వొత్తులతో నివాళులు

ఓదెల, ప్రభాత వార్త:

కొలనూర్ రైల్వే గేట్ దగ్గర యాదవ సంఘం ఆధ్వర్యంలో తిరుపతికి కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ... రెండు సార్లు గొపరపల్లి సర్పంచ్‌గా పనిచేసి ప్రస్తుతం సింగిల్ విండో డైరెక్టర్‌గా పనిచేస్తు ప్రజలకు అందుబాటులో ఉండి ఎంతో పనిచేసిన బోయిని తిరుపతి యాదవ్ గుండె పోటుతో చనిపోవడం బాధకరమని, ఆయన మృతి యాదవ సంఘానికి తీరని లోటని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో



గుండేటి ఐలయ్య యాదవ్, గ్యారబోయిన గణేష్ యాదవ్, కషవేణి నరేష్ యాదవ్, బోయిని కుమార్ యాదవ్, ఆసరి ఎర్రయ్య, కనబోయిన భోగయ్య యాదవ్, వంగ శివ కుమార్ యాదవ్, పెండోట సత్యం పాల్గొన్నారు.

# ఆద్యంతం అమోఘం, కోటి దీపోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త

కార్తీక మాస బహుళ సప్తమిని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కోటి దీపోత్సవం అద్యంతం.. అమోఘంగా సాగుతుంది. మూడు రోజుల పాటూ సాగే ఈ కోటి దీపోత్సవంలో మంగళవారం రాత్రి కనుల పండవగా ప్రారంభం





కాగా బుధవారం రాత్రి సైతం కొనసాగింది. హంపి పీఠాధిపతి శ్రీశ్రీ విద్యారణభారతీ స్వామి, బ్రహ్మశ్రీ బాచపల్లి సంతోషశాస్త్రి, పరిపూర్ణనంద భారతీ స్వాములు ఆధ్యాత్మిక ప్రచనాలు వినిపించగా, భక్తులంతా భక్తి భావంతో ప్రవచనాలను విన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆధ్వర్యంలో అర్చకులు పాలెపు జయరాంశర్మ, రామకృష్ణ శర్మల వైదిక నిర్వాహణలో కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. సభా ప్రాంగణం వద్ద వేద పండితుల మంత్రోచ్ఛరణలు, కేరళ సంప్రదాయ వాయిద్యాల, నృత్య కళాకారుల నృత్యాల నడుమ కళాశాల మైదానం ఆధ్యాత్మిక శోభ కళకళలాడుతూ, ప్రాంగణమంతా మారుమ్రోగింది. వందలాది మంది మహిళలు ఏకకాలంలో దీపాలు వెలిగించగా, శోభాయమానంగా వెలిగిపోయింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్,



నిర్వాహకులు, ప్రజాప్రతినిదులు, భక్తులు పాల్గొన్నారు.

## 16వ రోజు రిలే నిరాహార దీక్ష

కోరుట్ల, ప్రభాతవార్త



కార్పోరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా స్వర్ణకార, వ్యాపార, కార్మిక యువజన సంఘాల ఆధ్వర్యంలో స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద చేపడుతున్న రిలే నిరాహార దీక్ష 16వ రోజుకు చేరింది. పట్టణంలోని పెద్ద ఎత్తున కార్పోరేట్ స్థాయి జ్యువెల్లరి షాపు పెట్టడం ద్వారా స్థానిక వ్యాపారులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, అధికారులు, పాలక వర్గ సభ్యులు స్పందించి తమకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘ అధ్యక్షుడు ఇందూరి ప్రసాద్, నాయకులు బెజ్జారపు చందు, బెజ్జారపు శ్రీనివాస్, తొగిటి రమేష్, కరుణాకర్, రాజు, లక్ష్మణ్, మారుతిలతో పాటూ స్వర్ణకార సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన ప్రతి ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

### - సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని రూరల్ - ప్రభాతవార్త



రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయటానికి టిఆర్ఎస్ ప్రభుత్వం సిద్దంగా ఉందని కొనుగొలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంథని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. బుధవారం సొసైటీ పరిధిలోని మైదుపల్లి, గాజులపల్లి, గుమ్నూర్, ఖానాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిధాన్యం కొనుగోళ్లపైన ఢీల్లీలో రాష్ట్ర మంత్రులు ఎన్నిసార్లు ఆందోళన చేసినను కేంద్రం కొనుగోలు చేయకపోవటంతో రైతులను ఇబ్బందులు పెట్టద్దనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వమే రైతుల వద్దనుండి ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. జడ్పీ చైర్మన్ పుట్ట మదు సహకారంతో జిల్లాలో అత్యధిక కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్నది మంథని సొసైటీ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షుడు ఆకుల కిరణ్, మాజీ వైస్ చైర్మన్ వెల్పుల గట్టయ్య, సంఘం సిఇవో మామిడాల ఆశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అవార్డుకు ఎంపికైన 108 సిబ్బందికి ఘనంగా సన్మానం

ప్రభాతవార్త,గంగాధర...



తెలంగాణా రాష్ట్రంలో ఉచిత సేవలు అందిస్తున్న 108 సిబ్బందికి కార్పోర్టర్ల ఎంపికలో బాగంగా కరీనగర్ జిల్లా గంగాధర మండలానికి చెందిన 108 సిబ్బంది ఎంపిక కావడంతో గంగాధర గ్రామ సర్పంచ్ మడ్లపెల్లి గంగాధర్ వారిని బుధవారం సన్మానించారు. సిబ్బంది ఈఎంటి మెలుగూరి రమేష్‌కుమార్, పైలెట్ శీలం,రాజులకు ఉత్తమ పురస్కారం నగదు బహుమతిని హైదరాబాద్‌లోని ప్రధానాకార్యాలయంలో సత్కారం చేయనున్నారు. ఆపదలో ఉన్న వారికి సకాలంలో మరిన్ని సేవలు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ గాలిపెల్లి నాగలక్ష్మి, శ్రీనివాస్, వార్డు సభ్యులు దొడ్ల ఎల్లారెడ్డి,తదితరులు ఉన్నారు.

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

### -కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి
### -టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామనాథ్‌రెడ్డి

కోనరావుపేట,ప్రభాతవార్త



కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులకు సమాన పనికి సమాన వేతనం అందజేయాలనీ రాజన్న సిరిసిల్ల జిల్లా టీపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి దుమాల రామనాథ్‌రెడ్డి అన్నారు.బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాల ఎదుట భోజన విరామంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద్భంగా రామనాథ్‌రెడ్డి మాట్లాడుతూ కేజీబీవీ ఉపాధ్యాయుల సర్వీస్ రెగ్యూలరైజ్ చేయాలన్నారు. అదేవిధంగా హెల్త్‌కార్డులు కూడా జారీ చేయాలన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకులంగా స్పందించి, వెంటనే పరిష్కరించాలనీ ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మండలాధ్యక్షుడు నూగూరి దేవేందర్ మాట్లాడుతూ ఈ నెల 26న జిల్లా కేంద్రంలో టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టే నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో వేణుగోపాల్‌రావు, రవీందర్, సత్తు రవీందర్, లక్ష్మినారాయణ, కత్తెర దేవదాస్, అశోక్, రాజేందర్, నరేందర్, కొమ్ము ఇందిరా, సుధారాణి, రేణుక, పద్మ, ముక్తమాల, తిరుమలత, మంజుల, శ్వేతలు ఉన్నారు.

## బహుజనసేన రాష్ట్ర ఉపాధ్యక్షునిగా శంకర్‌లాల్

మంథని - ప్రభాతవార్త



బహుజనసేన రాష్ట్ర ఉపాధ్యక్షునిగా మంథని టిఆర్ఎస్ నాయకుడు తగరం శంకర్‌లాల్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కదిరె కృష్ణ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని బహుజనులను చైతన్య వంతుల్ని చేయటంలో కదిరె కృష్ణతో పాటు శంకర్‌లాల్‌కు కీలక భాధ్యతలను ఆయన అప్పగించారు. రాష్ట్ర ఉపాధ్యక్షునితో పాటు పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లా ఇంఛార్జీగా కూడ శంకర్‌లాల్‌కు భాధ్యతలను అప్పగించారు. ఈ సందర్బంగా శంకర్‌లాల్ మాట్లాడుతూ తనపైన ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా మహానీయులైన మహాత్మాజ్యోతిరావు పూలే, ఛత్రపతిసాహుమహారాజ్, నారాయణగురు, పెరియార్‌రామస్వామినాయకర్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్, కాన్షీరాం లాంటి మహానీయుల సిద్దాంతాలను ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లటానికి కృషిచేస్తానన్నారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు కదిరె కృష్ణ, వర్కింగ్ ప్రసిడెంట్ వాసు కె యాదవ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాల సముదాయ సమావేశం

రాయికల్, ప్రభాతవార్త



పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల సముదాయ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్బంగా మండల విద్యాధికారి మూలస్తం గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులంతా కనీస సామార్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రణాళికల ఆధారంగా బోధించాలని, బయోమెట్రిక్ హాజరు సకాలంలో వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జనమంచి శ్రీనివాస్, కామని లక్ష్మణ్, మండల నోడల్ అధికారి సింగు ముత్తయ్య, జిల్లా రిసోర్స్ పర్సన్ కడకుంట్ల అబయ్‌రాజ్, మండల రిసోర్స్ పర్సన్స్ గంగారాజం, రాజేందర్, రవీందర్‌లు పాల్గొన్నారు.

## మెడికల్ సీటు సాధించిన విద్యార్థినిని అభినందించిన సొసైటీ

మంథని - ప్రభాతవార్త



ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో మంథని మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన చాట్లపల్లి నవ్య 1290ర్యాంకు సాధించి రామగుండం మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించటం పట్ల మంథని సింగిల్‌సొసైటీ ఆధ్వర్యంలో చైర్మన్ కొత్త శ్రీనివాస్ బుధవారం విద్యార్థినిని సన్మానించారు. సహకార వారోత్సవాల్లో భాగంగా రైతు బిడ్డ అయిన చాట్లపల్లి నవ్యను సన్మానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పేదింటి బిడ్డ డాక్టర్ కావటం ఈ ప్రాంతానికి ఎంతో గర్వకారణమన్నారు. విద్యార్థులు డాక్టర్‌కావాలని కలలు కనటంతో పాటు వాటిని సాకారం చేసుకునే విధంగా ముందుకు సాగాలన్నారు. ఈ సందర్బంగా చిన్నారికి నగదు పారితోషికాన్ని సొసైటీ పక్షాన అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బ బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, సిఇవో మామిడాల ఆశోక్‌కుమార్‌తో పాటు డైరక్టర్లు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# జాతీయ అవార్డును అందుకున్న కాసిపేట సంతోష్

మంథని రూరల్ - ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వార అమలు అవుతున్న సంక్షేమ పథకాలను వారధి సొసైటీ ద్వార ప్రజల్లోకి తీసుకెళ్లటంతో పాటు బహుజన వాదంపైన రాసిన రచనలకు గాను జాతీయ స్థాయిలో బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డును మండలం లోని గుంజపడుగు గ్రామానికి చెందిన కాసిపేట సంతోష్‌కుమార్ అందు కున్నారు. న్యూఢిల్లీలో బహుజన సాహిత్య అకాడమి ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈనెల 14న ఆయన అవార్డు అందుకున్నారు. కాసిపేట సంతోష్‌కుమార్ తెలంగాణ ఉద్యమంలో దూంధాం సంస్థ ద్వార అనేక పాటలు రాసి ప్రజలకు వినిపించటంతో




పాటు మహనీయుల చరిత్రపైన సాంస్కృతిక సారధి వారది ద్వార ప్రజల్లోకి తీసుకెళ్లాడు. అదేవిధంగా ప్రస్తుతం ప్రభుత్వ పథకాలను తన రచనల ద్వార యూట్యూబ్ ద్వార ప్రచారాన్ని నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరుస్తు న్నాడు. కాసిపేట సంతోష్ రాష్ట్ర స్థాయిలో గతంలో అనేక అవార్డులు అందుకున్నాడు. అదే విధంగా సంతోష్ కుమార్ కు నేషనల్ అవార్డు రావటం పట్ల జడ్పీ చైర్మన్ పుట్ట మదు, మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, ఎంపిపి కొండా శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, గుంజపడుగు సర్పంచ్ కుంట రాజు, ఎంపి టిసి లక్ష్మిలచ్చయ్య తదితరులు అభినందించారు.

# గ్రంథాలయ పెన్షనర్స్ సమస్యల పరిష్కారానికి కృషి

## తెలంగాణ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

గ్రంథాలయ పెన్షనర్స్ సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సర్వసభ్య సమావేశంలో కృషి చేయడానికి తెలంగాణ పెన్షనర్స్ కేంద్ర సంఘం అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో తీర్మానించినట్లు జగిత్యాల జిల్లా టీ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా టీ ఎన్జీవో భవన్లో ఆయన విలేఖరులతో మాట్లాడారు. జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్లకు, ఉద్యోగులకు సాలరీ గ్రాంట్ల కింద చెల్లిస్తున్న వేతనాలు, పెన్షన్లు 01 కింద ట్రెజరీ నుంచి చెల్లించాలని, అదే విధంగా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, జిల్లా గ్రంథాలయ సంస్థల్లో లాస్ ఆఫ్ బుక్స్ పద్దతి ఎత్తివేయాలని సమా వేశం తీర్మానించినట్లు తెలిపారు. సమస్యలను ముఖ్య మంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి తన వంతు కృషి చేస్తానని తెలంగాణ గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు ఆయాచితం శ్రీధర్, మాజీ బేవ రేజెస్ చైర్మన్ దేవి ప్రసాద్‌రావులు అన్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,




నాయకులు హన్మంత్‌రెడ్డి, వి.ప్రకాష్ రావు, పూసల అశోక్‌రావు, సత్య నారాయణ, స్వామి, బి.రాజేశ్వర్, యాకూబ్, మధుసూధన్, మనోహర్‌రావు, బి.ప్రసాద్, ఉప్పుగళ్ల మురళీధర్, వేణు గోపాల్‌రావు, పబ్బా శివానందం ,రాజ్ మోహన్, లక్ష్మి నారాయణ, సైఫోద్దీన్, కరుణ, గంగాధర్, గంగారెడ్డి, పాల్గొన్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఎన్‌టిఆర్ చౌరస్తాలో మండలకాంగ్రెస్ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తూరి మహేష్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతితిగా హజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కెక్ కట్ చేసి స్వీట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, నాయకులు కదారి శంకర్, మావురపు రాములు, నిజానపురం చందు, కనుమల్ల రాజశేఖర్, గొల్లె సంపత్, జక్కుల అనిల్‌కుమార్, జాడి రాజు, పిట్టల శ్రీనివాస్, బండారి వినోద్, దుర్గం చరణ్‌తేజ్, గుండేటి విజయ్, మేడి శంబయ్య, బండారి శ్రీదర్, కళ్యాణ్, రాయుడు, తదితరులు పాల్గోన్నారు.

# టిడిపి అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణలో మళ్లీ టిడిపి అధికారంలోకి వచ్చేలా కృషి చేయా లని తెలంగాణ రాష్ట్ర తెలుగు దేశం పార్టీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన కాసాని జ్ఞానేశ్వర్ రావు అన్నారు. బుధవారం రామగుండం నియోజక వర్గ టిడిపి ప్రతినిధులు ఆయనను ఆత్మీయంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజక వర్గంలోని కార్యకర్తలని, ప్రజలను కలిసి టిడిపి పార్టీని ముందుకు తీసుకుపోవాలని, పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ సందేశం చేరవేయాలని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కలిసిన వారిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, సింగరేణి లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంది చంద్రయ్య, జిల్లా టిఎన్‌టియుసి అధ్యక్షులు మునగంటి దామోదర్, ఆఫీస్ అండ్ ప్రెస్ ఇన్‌ఛార్జి పెగడపల్లి రాజనర్సు తదితరులున్నారు.

# మండల పంచాయతీ ఉద్యోగుల సంఘం ఏర్పాటు

పాలకుర్తి, ప్రభాతవార్త.

పాలకుర్తి మండల పంచాయతీ ఉద్యోగుల సంఘం ఏర్పాటయ్యింది. తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘంకు అనుబంధంగా పాలకుర్తి మండల పంచాయతీ ఉద్యోగుల సంఘాన్ని బుధవారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు జొన్న కోటి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి నంది శ్రీనివాస్ సమక్షంలో పాలకుర్తి మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా పుట్నూరు పంచాయతీకి చెందిన గొల్లపల్లి సతీష్, ప్రధాన కార్యదర్శిగా బసంతనగర్ పంచాయతీకి చెందిన గుండ రమేష్, ఉపాధ్యక్షులుగా జిడినగర్ పంచాయతీకి చెందిన బూతగడ్డల రాజమల్లు, కోశాధికారిగా పాలకుర్తి పంచాయతీకి చెందిన లావణ్య, ప్రచార కార్యదర్శిగా



కుక్కలగుడూర్ పంచాయతీకి చెందిన వేల్పూరి శ్రీనివాస్‌లను ఎన్నుకున్నట్లు జిల్లా నాయకులు ప్రకటించారు. అనంతరం నూతనంగా ఎంపికైన వారు పాలకుర్తి ఎంపిడిఓ లలితను కలిసి సన్మానించారు.

# విద్యార్థులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని అందించారు

## - ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త



అంగన్ వాడీ కేంద్రాల్లోని చిన్నా రులకు,, గర్భిణీలకు, బాలింతలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని అందించా లని మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం మంథని పట్టణంలోని తమ్మచెరువుకట్ట వీధిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా అంగన్వవాడీ పాఠశాలలోని విద్యార్థులకు సరఫరా అవుతున్న ఫీడింగ్‌ను పరిశీలించారు. శిథిలావస్థలోని పాఠశాల భవనానికి మరమ్మత్తుల కోసం ఎమ్మెల్యే నిధుల నుండి మంజూరు చేసేవిధంగా చూస్తానన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం నుండి సరఫరా అయ్యే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా విద్యార్థులకు అందించాలన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్‌ను పరామర్శించిన విలేకరులు

సారంగాపూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని బట్టపల్లి గ్రామానికి చెందిన జిల్లా ప్రెస్‌క్లబ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పూడూర్ శోభన్, వారి కుటుంబ సభ్యులను బుధవారం జగిత్యాల జిల్లా టియుడబ్ల్యుజె(ఐజెయు) అధ్యక్షులు సిటీ శ్రీనివాసరావు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట సిరిగిరి ప్రభాకర్, సురేంధర్, ముత్యాల మధు, రవి పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సామర్థ్యాలు పెంపొందించాలి

బుగ్గారం,ప్రభాతవార్త :



విద్యార్థులు మౌలిక భాషా గణిత సామర్థ్యాలు పెంపొందించాలని పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు బాల గంగాధర్ సూచించారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్-2 కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. వివిధ పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఆయా పాఠశాలల్లో నిర్వహిస్తున్న తొలిమెట్టు కార్యక్రమం గురించి వివరించారు. అనంతరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్రతి విద్యార్థికి చదవడం రాయడం వచ్చేలా చూడాల న్నారు. టిఎల్ఎం ఉపయోగించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ కార్యదర్శి శ్రీధర్, సిఆర్‌పి పురుషోత్తం, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

## ఆయిల్‌ఫామ్ సాగు కొరకు
# డిడి, ధరఖాస్తుల స్వీకరణ

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఆయిల్‌ఫామ్ సాగు కొరకు డిడి,ధరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి గుర్రం రజిత తెలిపారు. ఎకరానికి రూ.1140 చొప్పున ' డిస్ట్రిక్ హార్టికల్చర్ అండ్ సెరీకల్చర్ ఆఫీసర్ ' పేరున డిడి తీసి దీనికి ధరఖాస్తు ఫారం, ఆధార్‌కార్డ్, బ్యాంక్ పాస్ బుక్, పట్టాదారు పాస్ బుక్, 1బి, 2 ఫోటోలను జతచేసి వారి క్లస్టర్ పరిధిలోని ఏఈఓలకు అందజేయవలసినదిగా కొరుతున్నారు. ఈ సందర్భంగా బుధవారం మండలంలోని బూజునూరు, వంతడుపుల గ్రామాలలో గల రైతులతో సమావేశమై వారికి ఆయిల్‌ఫామ్ సాగుపై పూర్తి అవగాహన కల్పించి, ఆయిల్‌ఫామ్ సాగుకై ఉద్యాన శాఖ అందించు రాయితీలను రైతులకు వివరించారు. డ్రిప్ సేద్యం ద్వారా నీరు అందించుటకు 80% నుండి 100% వరకు (ఓసి 80%, బిసి 90%, ఎస్‌సి 100%) రాయితీలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. అనంతరం కొందరు రైతులు ఇచ్చిన ధరఖాస్తులను స్వీకరించారు. ఎవరైతే డిడి,ధరఖాస్తులను డిసెంబర్ నెలాఖరు వరకు సమర్పిస్తారో వారికి సంక్రాంతి తర్వాత మొక్కలను అందజేస్తామని అన్నారు. ఆయిల్‌ఫామ్ సాగుపై ఏమైనా సందేహాలు ఉంటే వారి క్లస్టర్ పరిధిలోని ఏఈఓలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాకేష్, రైతులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో రాణించాలి

**-నాగారంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం**

**-ప్రతిమ ఫౌండేషన్ బాధ్యుడు డాక్టర్ వికాస్**

కోనరావుపేట,ప్రభాతవార్త



మహిళలు ఆర్థిక, సామాజిక,రాజకీయ రంగాల్లో రాణించాలనీ కరీంనగర్ ప్రతిమ ఫౌండేషన్ బాధ్యుడు చెన్నమనేని డాక్టర్ వికాస్ అన్నారు. బుధవారం కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. మహిళ సాధికారతకు ప్రతిమ పౌండేషన్ పెద్దపీట వేస్తుందన్నారు. ఈ సంస్థ ద్వారా మండలానికి రెండు అంబులెన్స్‌లు అందజేయడం జరిగిందనీ, కుట్టుమిషన్లు,ఓపెన్ జీమ్, వాటర్‌ప్లాంట్‌లు అందజేయడం జరిగింద న్నారు. మహిళలు అంతా యూనిట్‌గా తయారై, స్వయం ఉపాధి సాధించేందుకు ముందుకు వస్తే, తమ సంస్థ ద్వారా చేయూత నందిస్తామన్నారు. రైతులు సంఘాలుగా ఏర్పాడి, ఉత్పత్తి రంగాల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా చేతి వృత్తుల దారులకు ప్రోత్స హం అందించేందుకు ప్లాస్టిక్‌లను నిషేదించాలన్నారు. బడుగు బలహీన వర్గాల వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావాలన్నారు. చిన్న పరిశ్రమలతో నిరుద్యోగ సమ స్యను పరిష్క రించవచ్చాన్నారు. అదే విధంగా యువతకు ప్రభుత్వం నైపుణ్య శిక్షణ అందించేందుకు గ్రామాల్లో శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాల న్నారు. యువ కులు ఉద్యోగాలు చేయడం ఒక్కటే కాదు, ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ బాస లావణ్య, ఉపసర్పంచ్ నాగరాజు, నాయకులు గోపాడి సురేందర్‌రావు,నాయకులు బాస శ్రీనివాస్, గున్నాల లక్ష్మన్, మిర్యాల్‌కార్ బాలాజీ, తిరుపతి, రవి,దేవరాజులు ఉన్నారు.

## టిఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్‌పై
# గందరగోళం

ప్రభాతవార్త, ఇల్లందకుంట :

ఆత్రవు పెళ్ళికొడుకు అత్త మెళ్ళో తాళి కట్టినట్లు వచ్చే సంవత్సరంలో జరిగే ఎన్నికలకి ఇప్పుడే నేనంటే నేను హుజురాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థినంటూ ప్రచారాలు చేసుకోవడం టీఆర్ఎస్ పార్టీలో గందరగోళాన్ని సృష్టిస్తుంది.పార్టీ అభ్యర్థిని నేనే అని ఒక నాయకుడు బహిరంగంగా చెప్పుకోవడం చూస్తుంటే పార్టీలో ఏమేరకు విభేదాలు ఉన్నాయో బయటపడిందని పలువురు అంటున్నారు. ఇప్పటికే హుజురాబాద్ నియోజకవర్గంలో టీఆర్ఎస్ పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయి నువ్వా-నేనా అన్నట్లు తయారయ్యిందని, ఇప్పుడు ఈ ప్రచారంతో అగ్నికి ఆజ్యం పోసినట్లయిందని మేధావులు అభిప్రాయ పడుతున్నారు. వచ్చే ఎన్నికలలో టీఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ నాకే వస్తుందని గెల్లు శ్రీనివాస్ అంటుంటే, లేదు ఎమ్మెల్యే టికెట్ నాదేనని గెలువు కూడా నాదేనని ఎమ్ఎల్‌సి పాడి కౌశిక్‌రెడ్డి బహిరంగంగా చెప్పడం పార్టీ శ్రేణులలో కొంత అయోమయ పరిస్థితి ఏర్పడింది. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికి ఇప్పటినుండే పార్టీ టికెట్‌పై ప్రచారాలు చేసుకోవడం ఏంటని, ప్రజా ప్రతినిధిగా నియోజకవర్గ అభివృద్ధిపై, ప్రజల అవసరాలపై ఎమ్ఎల్‌సి దృష్టి పెట్టి సుపరిపాలన అందించే దిశగా అడుగులు వేయాలని నియోజకవర్గ ప్రజలు కొరుకుంటున్నారు.

## రిక్షా కార్మికుల సమావేశం,
# నూతన కమిటీ ఎన్నిక

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద గల పోచమ్మ మైదానంలో రిక్షా కార్మికుల సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశం అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులుగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నడిపల్లి మురళీధర్ రావు, ప్రధాన కార్యదర్శి దాతు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా లింగంపల్లి లింగయ్య, సంయుక్త కార్యదర్శిగా కనుముల సంపత్, కోశాధికారిగా లక్ష్మి, సభ్యులుగా తేడా సుమ్మి, పొసల మంగమ్మ, కేసర మమతలను ఎన్నుకున్నారు.

# ఉత్తమ ర్యాంక్ సాధించేందుకు నగర పాలక సంస్థ సన్నద్ధం కావాలి

**- మెప్మా ఆర్పీలు, సానిటరీ జవాన్లకు కమీషనర్ బి సుమన్ రావు సూచన**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నగరం స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో ఉత్తమ ర్యాంక్ సాధించేందుకు సన్నద్ధం కావాలని మెప్మా ఆర్పీలు, సానిటరీ జవాన్లకు కమీషనర్ బి సుమన్ రావు సూచించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2023పై రామ గుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం వారికి అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ ర్యాంక్ సాధించేందుకు ప్రధానంగా దృష్టి సారించాల్సి న అంశాలపై వారికి ఆయన సూచనలు చేశారు. ఇంటి వద్దనే తడి చెత్త, పొడి చెత్త విభజించి ఇచ్చేలా గృహస్తులకు అవగాహన కల్పించాలని మెప్మా ఆర్పీలకు సూచించారు. తడి చెత్త ఇంటి వద్దనే కంపోస్ట్ తయారు చేసుకునేలా గృహస్తులకు ప్రోత్స హించాలని అన్నారు. అలాగే చెత్త నుంచి సంపద సృష్టించే కొత్త ప్రయోగాలను ప్రోత్సా హించా లని సూచించారు. సానిటరీ జవాన్లు లిట్టర్ ఫ్రీ జోన్‌లను గుర్తించి చెత్త వేయ కుండా నిక్కచ్చిగా నిబంధనలు అమలు చేయాలని సూచించారు. చెత్త తరుచుగా జమ అయ్యే ప్రాంతా లను గుర్తించి ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇంటి పక్కన, ముందున్న ఖాళీ స్థలాల్లో, కాలువల్లో చెత్త వేసిన వారికి జరిమానా విధించాలని సూచించారు. ప్రజా మరుగుదొడ్లన్ని పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, వాటిలో వసతులు పరిశీలించి లోటు పాట్లపై నివేదిక ఇవ్వాలని సానిటరీ జవాన్లకు సూచించారు. ఉపయోగించిన వారికి కూడా జరి మానాలు విధించాలని అన్నారు. సమావేశంలో డిప్యూటీ కమీషనర్ నారాయణ రావు, మెప్మా టిఎంసి శ్వేత, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, ఆర్‌పిలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జవాన్లు, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులున్నారు.

## జన్మదినాన్ని పురస్కరించుకొని
# సేవా కార్యక్రమాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖనికి చెందిన విద్యా వేత్త, వ్యాపార వేత్త, అక్షర గ్రూప్స్ చైర్మన్ కోట కుమార్ తన జన్మదినం సందర్భంగా ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో రామ గుండంలోని తబితా ఆశ్రమంలోని పిల్లలకు అల్పాహారం, పండ్లను పాలకుర్తి జడ్పీటీసి కందుల సంధ్యారాణి పోచం చేతుల మీదుగా బుధవారం పిల్లలకు అందజేశారు. అదేవిధంగా ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నాయకులు మద్దెల దినేష్, రేణికుంట్ల నరేంద్ర, రామచందర్, శ్యామ్ రాజ్‌లు బస్టాండ్డు, రైల్వే స్టేషన్, ప్రధాన కూడళ్లలో రోడ్లపై సేద తీరుతున్న వారికి దాదాపు 50 మందికి పైగా అన్నదానం చేశారు. అదేవిధంగా చలికి వణుకుతున్న వారికి దుప్పట్లను పంపిణీ చేశారు.

## ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పై
# దాడులు సరైనవి కావు

ఎల్లంతుర్తి, నవంబర్ 16, ప్రభాతవార్త

మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా కూడలిలో మండల కళాకారులు జమ్మికుంట కళాకారులచే బుధవారం అధ్యక్షులు మారేపల్లి జాన్ ఆధ్వర్యంలో కళా ప్రదర్శన నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పై దాడులు సరైనవి కావని మాదిగ జాతి ఎమ్మెల్యేలపై అగ్రవర్ణ కులస్తులు దాడులు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ దాడుల వెనుక అగ్రవర్ణాల పని ఉందని ఈ సందర్భంగా అన్నారు. మరోసారి అణగారిన వర్గాల ఎమ్మెల్యేలపై దాడులు చేస్తే ఊరుకునేది లేదని అగ్ర వర్ణ కులాలపై ఆయన దుమ్మెత్తి పోసి ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కళాకారులు జాన్, అద్దూరి శ్రీనివాస్, బొంకూరి రాణి, అంబాల, జయ గద్దం, కళావతి శారద తదితరులు పాల్గొన్నారు.



# క్రిబ్కో సంస్థ ఆధ్వర్యంలో 69వ అఖిల భారత సహకార వారోత్సవాలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

69వ అఖిల భారత సహకార వారోత్సవాలలో భాగంగా బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో క్రిబ్కో సహకార ఎరువుల సంస్థ ఆధ్వర్యంలో సహకార సదస్సు నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సహకార అధికారి ఎస్.రామానుజాచార్యులు మాట్లాడుతూ సహకార సంఘాలు వైవిధ్యభరితంగా పనిచేసేందుకు ప్రయత్నించాలన్నారు.క్రిబ్కో మార్కెటింగ్ ఆఫీసర్ లక్ష్మినారాయణరెడ్డి మాట్లాడుతూ సహకార సంఘాలు ఎరువులు ఈ-పోస్ మెషీన్ ద్వారానే విక్రయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి ఎస్.రామానుజాచార్యులు,మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ దివ్యభారతి,క్రిబ్కో జిల్లా మార్కెటింగ్ అధికారి లక్ష్మీనారాయణరెడ్డి,సుపరిడెంట్ శివనాగేంద్ర రెడ్డి,సహకార సంఘ

# దళిత బంధు యూనిట్ పంపిణీ చేసిన ఎంపిపి దేవక్క

**రామగిరి, నవంబర్16, ప్రభాతవార్త**

మండలంలోని లొక్కకేసారం గ్రామంకు చెందిన దళితబంధు లబ్ధిదారుడుకి దళితబంధు యూనిట్‌ను బుధవారం ఎంపిపి ఆరేళ్ళి దేవక్క పంపిణి చేశారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని లొక్కకేసారం గ్రామంకు చెందిన ఇరుగురాళ్ల దుర్గ ప్రసాద్‌కు దళితబంధు పథకం ద్వారా ఆలో ట్రాలీకి దరఖాస్తు చేసుకొగా ఆలోట్రాలీ మంజూరైంది. ఈ క్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ పుట్ట ముధకర్ ఆదేశాలతో రామగిరి ఎంపిపి ఆరేళ్ళి దేవక్క లబ్ధిదారుడు ఇరుగురాళ్ల దుర్గ ప్రసాద్‌కు మంజూరైన ఆటో ట్రాలీ (కీ)ని మండల ప్రజాపరిషత్ కార్యలయం ఆవరణలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సీఎం కేసీఆర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంత రంగా కృషి చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే ఇచ్చిన హామీలను ఒకొక్కటిగా నెరవేర్చే తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడిఓ రమేష్, ఎంపీఓ కాటం భాస్కర్, కార్యదర్శి అమల, పలువురు నాయకులున్నారు.






## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన చైర్మన్

**కొడిమ్యాల ప్రభాతవార్త:**

కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మేనేని రాజనర్సింగరావు రామ కిష్టాపూర్, కొండాపూర్, నాచుపల్లి గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించి సంబంధిత అధికారులకు సకాలంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా లారీలు, గన్నిబాగ్స్ వచ్చే విధంగా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పర్లపెల్లి ప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నేరెళ్ళ మహేష్, నాయకులు తిరుమలేష్, గుండు రాజ్‌కుమార్, డైరెక్టర్ మహంకాళి గంగయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు ముద్రి అశోక్, గుండు రమేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక రత్న అవార్డు గ్రహీతకు సన్మానం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



కార్మిక రత్న అవార్డు వచ్చిన సందర్భంగా టిబిజికెఎస్ సీనియర్ నాయకులు జక్కుల దామోదర్ రావుకు సింగరేణి ఓసిపి 1 ప్రాజెక్ట్ ఆవరణలో బుధవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఆయనకు ఈ అవార్డు దక్కడం పట్ల అభినందించారు. నాన్ ఆపరేషన్ ఫిట్ సెక్రటరీ బోగ పూర్ణాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పీవో ఎన్.రాధాక్రిష్ణ, పిఈ ఆర్.శ్రీనివాస్, బేస్ వర్క్‌షాప్ హెచ్‌ఓడి నజీర్, ఆర్జీ 3 వైస్ ప్రెసిడెంట్ గౌతం శంకరయ్య, జిఎం కమిటీ మెంబర్ దేవ శ్రీనివాస్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ఎస్.మల్లారెడ్డి, చుక్కల కుమార్, పెండల నాగరాజు, కాటి రామమూర్తి, పోతరాజు రవి తదితరులున్నారు.

## సిరిసిల్ల అభివృద్ధి పనులను పరిశీలించిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని జరిగిన అభివృద్ధి పనులను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు స్టడి టూర్ పాలకవర్గం బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ జమ్మికుంట చైర్మన్ రాజేశ్వర్‌రావు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని కంపోస్ట్ యార్డ్ రిసోర్స్ పార్క్,మిని స్టేడియం,బతుకమ్మ ఘట్,రైతు బజార్, కొత్త చెరువు, అగ్రహారం పిల్టర్ బెడ్ ఇతర అభివృద్ధి పనులను సందర్శించారు.మున్సిపల్ పరిధిలోని శానిటేషన్,నీటి సరపరా వ్యవస్థ వీధి దీపాల నిర్వహణపై కౌన్సిల్ చర్యలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## బిసి జాతీయ సంఘం అధ్యక్షుడిని కలిసిన రవిగౌడ్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**



బిసి సంక్షేమ సంఘం జాతియ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన జాజుల శ్రీనివాస్ గౌడ్‌ని బుధవారం హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకంక్షాలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సంఘం బలోపేతం కృషిని సమస్యలపై పోరాటాని అభినందించారు.ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం కేంద్ర కమిటి అధ్యక్షుడు తాటి కోండ విక్రమ్,కుల్కచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల అక్రమ రవాణ చట్ట రీత్యం నేరం

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

బాలలను అక్రమ రవాణ చట్టరీత్య నేరం అని బిఆర్‌బి కోఆర్డినేటర్ సుచరిత అన్నారు.బుధవారం రగుడులోని ఇటుక బట్టిలో ఓపెన్ హౌజ్ కార్యక్రమం చైల్డ్‌హెల్ప్‌లైన్ 1098 కోఆర్డినేటర్ త్రివేణి అధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్‌బి కోఆర్డినేటర్ సుచిరిత మాట్లాడుతూ బాలల హక్కులపై అవగాహన కల్గియిండాలని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. కష్టపడే చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు.బాలల హక్కులు బాలల మనుగడ గుర్తింపు,ఆహారం పోషకాహారం,ఆరోగ్యం,అభివృద్ధి విద్యపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.బాలల పట్ల నిర్లక్ష్యం బాలల అక్రమ రవాణా లైంగిక దాడులు పరిరక్షణకై బాలల హక్కుల ప్రకటన చేయడం జరుగుతుందని అన్నారు.పిల్లలను ఇబ్బందులు గురి చేస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.పిల్లలు సేప్ టచ్ గురించి తెలియజేయడం జరిగిదంన్నారు.ఈ కార్యక్రమంలోడిసిపిఓ స్వర్ణలత, చైల్డ్‌హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ త్రివేణి ఎస్ఐ శ్రీకాంత్,కౌన్సిలర్ సత్య, అంగన్‌వాడి టిచర్ పద్మ,శ్రావణి,కళావతి,కుమార్,శ్రీనివాస్,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## కొండపల్కలలో రైతులకు అవగాహన సదస్సు

**మానకొండూర్,ప్రభాతవార్త :**



మండలంలోని కొండపల్కల గ్రామంలో రైతు వేధికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రైతులకు అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా ఏఈఓ శ్రావణ్ మాట్లాడుతూ జీవ నియంత్రణ ప్రయోగశాల సూడోమోనస్ ఫ్లోర్ సైన్స్(మేలు చేయు బాక్టీరియా)వరి పంట సాగు లో భూమి,నీటి, వాతావరణం ద్వారా, విత్తనం ద్వారా సంక్రమించే హానిచేయు బ్యాక్టీరియా వల్ల వచ్చు తెగుళ్ళు ఎండాకు తెగులు, పాముపొడ తెగులు, అగ్గి తెగులు, పొట్టకుళ్లు తెగులు, వేరు కుళ్ళు ఇతర బాక్టీరియా సంబంధిత తెగుళ్ల నియంత్రణకు జీవ ఉత్పత్తి అయిన సూడోమోనస్ ఫ్లోర్ సైన్స్ తో 1కిలో విత్తనానికి 10గ్రా నుండి 15గ్రా సుడోమోనస్ ఫ్లోర్ సైన్స్ తో తడి, పొడి విత్తన శుద్ధి చేసినట్లయితే హాని చేసే బాక్టీరియా తెగుళ్ల నుండి పంటను కాపాడుకోవచ్చు అన్నారు. సుడోమోనస్ ఫ్లోర్ సైన్స్ ఎకరాకు 5కిలోలు నుండి 8కిలోల వరకు 100కిలోల మాగిన పెంట ద్వారా దుక్కిలో వాడుకున్న ఎడల హాని చేయు బాక్టీరియా నియంత్రించబడుతుంది మేలు చేయు బాక్టీరియా అభివృద్ధి చెంది పంటకు ఉపయోగపడుతోందన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి అధ్యక్షులు కడారి ప్రభాకర్, మద్దికుంట కన్వీనర్, కెక్కర్ల శ్రీనివాస్, రైతులు మ్యాకల రాంరెడ్డి, చింతల కొండల్ రెడ్డి, దాసరి రాజుకుమార్, నల్ల శేఖర్‌రెడ్డి, ఇజ్జగిరి రాజు, రూపురెడ్డి రాజురెడ్డి, మాదాష్ సంపత్, దాసరి శంకర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎల్ఎన్ బృందంచే విద్యార్థులకు అవగాహన

**ఓదెల, ప్రభాత వార్త:**



ఎఫ్ఎల్ఎన్ జిల్లా కో ఆర్డినేటర్ విజయ్‌కుమార్ ఏఎంఓ సైన్స్ అధికారి రవీందర్ ఆధ్వర్యలో ఓదెల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తొలిమెట్టు కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... విద్యార్థుల్లో సామర్థ్యాలు పెరిగే సాధన కొరకు ఉపాధ్యాయులు పాఠ్యపరంగా టిఎల్ఎం ఉపయోగిస్తూ ఆకర్షిణీయమైన తరగతి గదులను రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారి ఏ. రవీంద్ర చారి, ఓదెల, పొత్కపల్లి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శోభారాణి, సమ్మయ్య, సీఆర్‌పిలు, మండల రిసోర్స్ టీచర్స్ పాల్గొన్నారు.

## ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచులు

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల మండలం పొత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో నూతనంగా విధుల్లో చేరిన ఎస్ఐ ఎ. మహేందర్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పలు గ్రామాల సర్పంచులు అనంతరం వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, ఎంపిటిసి జీల తిరుపతి, సర్పంచులు కర్క మల్లారెడ్డి, పల్లె ఓదెలు, తిప్పారపు చిరంజీవి, గోవిందుల ఎల్ల స్వామి, పత్తి సమ్మిరెడ్డి, గుంటి శ్రీనివాస్, సామ ఢిల్లీ శంకర్, వస్త్రం నాయక్, మాట్ల రవి కుమార్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

## - అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే రమేష్‌బాబు



**వేములవాడ, ప్రభాతవార్త :** విటిడిఎ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ప్రణాళికలు సిద్ధం చేసుకుని త్వరితగతిన పనులు పూర్తిచేయాలని వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు అధికారులను ఆదేశించారు. బుధవారం వేములవాడ టెంపుల్ అతిథి గృహంలో విటిడిఎ పరిధిలో మున్సిపల్, టెంపుల్, ఇరిగేషన్, రెవెన్యూ, మిషన్ భగీరథ అధికారులు, టెంపుల్ అధికారులు సమన్వయంతో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై ఆయా శాఖల అధికారులతో ఎమ్మెల్యే రమేష్‌బాబు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, విటిడిఎ వైస్ చైర్మన్ పురుషోత్తంరెడ్డిలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయ అభివృద్ధితో పాటు సమాంతరంగా పట్టణాభివృద్ధి జరగాలని దానికి సంబంధించిన సమగ్ర ప్రణాళికలను రూపొందించుకుని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మంత్రి కేటిఆర్ విటిడిఎ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన చేపట్టేందుకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారని తెలిపారు. గుడి చెరువు బండును త్వరితగతిన పూర్తిచేసి సుందరీకరణ చేపట్టాలన్నారు. ఇంకా 20 కోట్లతో భూ సేకరణ చేయాల్సి ఉందన్నారు. బండ్ వద్ద చేపట్టిన 800 మీటర్ల రిటైనింగ్ వాల్ దాదాపుగా పూర్తయిందన్నారు. ఇక్కడే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు వీలుగా బాతింగ్ ఘాట్‌లను ఏర్పాటు చేయాలన్నారు. వేములవాడలోని మూలవాగు వంతెన నుంచి దేవాలయం వరకు, దేవాలయం నుంచి పోలీస్ స్టేషన్ వరకు రోడ్డు విస్తరణ అభివృద్ధి పనులను సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని మున్సిపల్, ఆర్అండ్‌బి అధికారులకు సూచించారు. వేములవాడ పట్టణానికి ఈశాన్య ప్రాంతంలో అధునాతన సౌకర్యాలతో బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సూచించిన దృష్ట్యా గుడి చెరువు ప్రాంగణం సమీపంలో 20 ఎకరాల భూసేకరణను త్వరితగతిన పూర్తిచేసి సాధ్యమైనంత త్వరగా బస్టాండ్ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించాలన్నారు. మిడ్ మానేరు నుంచి గుడిచెరువులోకి ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను నింపుతున్న దృష్ట్యా శివరాత్రి వరకు వేచి చూడకుండా వెంటనే పూర్తిస్థాయిలో గుడి చెరువును నింపాలన్నారు. తద్వారా వేములవాడ పట్టణానికి త్రాగునీటి సమస్య లేకుండా ఉంటుందన్నారు. బద్దిపోచమ్మ ఆలయాన్ని ఆనుకొని ఉన్న సుమారు ఎకరా స్థలంలో నిర్మాణాలను తొలగించినందున అక్కడ భక్తుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుత తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలన్నారు. త్వరలోనే బద్దిపోచమ్మ వద్ద సేకరించిన స్థలంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. పెద్ద బోనాల మండపం నిర్మిస్తామని చెప్పారు. ఇప్పటికే కొండగట్టు జంక్షన్ వద్ద జంక్షన్ అభివృద్ధి పనులను 60 శాతం మేర పూర్తయిందని మున్సిపల్ అధికారులు స్పష్టం చేస్తున్నందున మిగతా పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలన్నారు. అట్లాగే నందికమాన్ జంక్షన్ అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి నెలాఖరులోగా పూర్తిచేయాలన్నారు. రూ.5 కోట్లతో చేపట్టనున్న స్టేడియం పనులను, రూ.5 కోట్లతో చేపట్టనున్న కళాభవన్ పనులను సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. వేములవాడ పట్టణం నుండి వేములవాడ కోరుట్ల బస్టాండ్ జంక్షన్ వరకు, వేములవాడ నుండి వట్టెంల వరకు చేపట్టనున్న రోడ్డు విస్తరణ అభివృద్ధి పనులను పూర్తిచేయాలన్నారు. ఇప్పటికే గుడిచెరువు ప్రాంగణం నుండి గుడి గుండంలో పరిశుభ్రమైన నీరు తెచ్చే పనులను పూర్తిచేసి ఎప్పటికప్పుడు పరిశుభ్రమైన నీరును నింపుతున్నామని తెలిపారు. అదే రీతిన దేవాలయంతో పాటు దేవాలయ అనుబంధమైన అన్ని భవనాలకు సురక్షిత తాగునీరు అందించేలా మిషన్ భగీరథ అధికారులు నిర్మాణం చేపడుతున్న సంపు, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల నిర్మాణం త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తేవాలని సూచించారు. సాంస్కృతిక పాఠశాలకు సంబంధించిన సంస్కృతం, వేదంకు సంబంధించిన రెండు బ్లాకు నిర్మాణం విద్యార్థుల సౌకర్యార్థం త్వరగా చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. వచ్చే సంవత్సరం అక్టోబర్ మాసంలోగా పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి స్పష్టం చేసినందున వచ్చే శివరాత్రిలోగా పూర్తిచేయాల్సిన పనులు, వచ్చే సంవత్సరం అక్టోబర్‌లోగా పూర్తి చేయాల్సిన పనులకు సంబంధించి నిధుల సమీకరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. వీటీడీఏ వైస్ చైర్మన్ పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ వేములవాడ టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో ప్రగతిలో ఉన్న పనులను, పెండింగ్ పనులను స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ సహకారంతో సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసేందుకు సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. పనులపై ప్రత్యేక ఫోకస్ పెట్టి నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ గుడి చెరువు వద్ద భూసేకరణ సంబంధం లేని పెండింగ్ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులకు ఇసుక కొరత ఉందని ఆ శాఖ అధికారులు చెప్పడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనింగ్ అధికారులతో మాట్లాడి అవసరమైన ఇసుకను సమకూర్చుకోవాలని ఆదేశించారు. పట్టణంలో చేపడుతున్న జంక్షన్ అభివృద్ధి పనులను ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని సూచించారు. బద్దిపోచమ్మ ఆలయం ఆవరణలో భక్తులు ముఖ్యంగా మహిళా భక్తుల సౌకర్యార్థం అవసరమైన అన్ని ఏర్పాట్లు తాత్కాలికంగా పూర్తిచేయాలన్నారు. మానేరు వంతెన నుండి ఆలయం వరకు గల రోడ్డు విస్తరణపై ఆర్అండ్‌బి, మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి విస్తరణ తొలగించాల్సిన ఇండ్లు చెల్లించాల్సిన పరిహారంపై సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని సూచించారు. టెంపుల్ ముందు భాగంలోని కాంప్లెక్స్‌ల కింది భాగంలో మురుగు నీటిని తొలగించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. విటిడిఎ పరిధిలో చేపడుతున్న కార్యక్రమాల్లో భాగస్వామైన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పనులను పూర్తి చేసేందుకు లక్ష్యాలను పెట్టుకొని మిషన్ మోడ్‌లో పనులను పూర్తిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, విటిడిఎ సెక్రటరీ భుజంగరావు, ఆలయ ఈవో కృష్ణప్రసాద్, ఆర్డీవో పవన్ కుమార్, ఇరిగేషన్ ఈఈ అమరేందర్‌రెడ్డి, ఆర్అండ్‌బి ఈఈ కిషన్‌రావు, మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కాంపెల్లి హన్మండ్లు నియామకం

## - శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొప్పుల ఈశ్వర్




**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన కాంపెల్లి హన్మండ్లు,పాలకవర్గం సభ్యులు బుధవారం కరీంనగంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి,శాలువాతో సన్మానించి,పుష్పగుచ్ఛం అందించారు.అనంతరం నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మండ్లుకు మంత్రి కొప్పుల ఈశ్వర్ శుభాకాంక్షలు తెలిపారు.నాపై నమ్మకం ఉంచి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి హన్మండ్లు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నక్క శంకరయ్య, జెడ్పిటిసి జలేందర్,వైప్ ఎంపిపి సత్యం,టీఆర్ఎస్ గొల్లపల్లి మండల అధ్యక్షులు రమేష్,పట్టణ అధ్యక్షులు జలేంధర్,వైస్ చైర్మన్ లింగారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, టీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజి ఏర్పాటుతో విద్యార్థులకు ఎంతో లాభం

## - సింగరేణి కార్మికుల పిల్లలకు రిజర్వేషన్ కల్పించాలి
## - కాంగ్రెస్‌తో సినీ నటుడు కృష్ణకు విడదీయరాని అనుబంధం
## - హీరో కృష్ణకు నివాళులర్పించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణలోని ప్రతి జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయడం ద్వారా తెలంగాణ విద్యార్థులకు ఎంతో లాభం చేకూరుతుందని,కళాశాలలు ఏర్పాటు చేయడం హర్షణీయమని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.తెలంగాణలో ప్రతి జిల్లాలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేయడంలో భాగంగా వైద్య కళాశాలల ఏర్పాటుతో వైద్య విద్యార్థులకు సీట్లు పెరగడంతోపాటు,స్థానికంగా విద్యాసేవలు పొందే అవకాశం లభించిందని ఎమ్మెల్సీ అన్నారు.జగిత్యాల జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటుతో సూపర్‌స్పెషాలిటీ సేవలు పొందే అవకాశం ఉన్నా సదుపాయాలు లేకపోవడంతో సేవలు పొందలేని పరిస్థితి నెలకొందని తెలిపారు.

**కాంగ్రెస్‌తో సినీ నటుడు కృష్ణకు విడదీయరాని అనుబంధం...:** కాంగ్రెస్ పార్టీతో సినీ నటుడు కృష్ణకు విడదీయరాని అనుబంధం ఉందని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు.మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీతో చనువు,ప్రొద్బలంతో హీరో కృష్ణ రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు.1989లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఏలూరు పార్లమెంట్ సభ్యునిగా పోటీచేసి గెలుపొంది పార్టీ పటిష్టతో పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని అన్నారు.1991 లో మళ్లీ ఎంపిగా పోటీచేసి ఓటమి చెందడంతో పాటు రాజీవ్‌గాంధీ మృతిచెందడంతో రాజకీయాలకు కృష్ణ దూరంగా ఉన్నాడని వివరించారు.సినీ నటుడు కృష్ణ మృతి సినీ రంగానికి తీరని లోటని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.కృష్ణ మృతికి ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీతో కృష్ణకు ఉన్న అనుబంధాన్ని,ఆయన పార్టీకి చెందిన సేవలను జీవన్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,పిసిసి గిరి నాగభూషణం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్,నాయకులు తాటిపర్తి దేవేంధర్‌రెడ్డి,కాంగ్రెస్ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు మన్సూర్,కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ధర రమేష్‌బాబు,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా మధు,నాయకులు అల్లాల రమేష్‌రావు,పులి రామ్,లైశెట్టి విజయ్,చందా రాధాకిషన్,కాంగ్రెస్ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు నేహాల్,మహిపాల్,తదితరులు పాల్గొన్నారు.అలాగే జగిత్యాల మున్సిపల్ 12 వార్డు,కాంగ్రెస్ కౌన్సిలర్ నక్క జీవన్ కుమారుడి నామకరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొని బాబును ఆశీర్వదించారు.

# సిఎంపిఎఫ్, సిపిఆర్ఎంఎస్ లైఫ్ సర్టిఫికేట్‌లను సెల్‌ఫోన్ ద్వారా సమర్పించండి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కోల్‌మైన్స్ పెన్షన్-సిఎంపిఎఫ్, కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికల్ స్కీం-సిపిఆర్ఎంఎస్ లైఫ్ సర్టిఫికేట్‌లను సెల్‌ఫోన్ ద్వారా సమర్పించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి మేరుగు రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్నెట్ కనెక్షన్ ఉండి ఆధార్‌తో అనుబంధం కలిగిన సెల్‌ఫోన్‌లో గూగుల్ నుంచి జీవన్ ప్రమాన్ పేస్ ఆప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని, పేస్ ఆప్‌లో వచ్చిన పెన్షనర్ అతెంటికేషన్‌లో వచ్చిన మొదటి గీతపై ఆధార్ నెంబర్‌ను నమోదు చేయాలని, రెండవ గీతపై మొబైల్ నెంబర్‌ను నమోదు చేయాలని, మూడవ గీతపై ఈ మెయిల్‌ను నమోదు చేసి సబ్ మిట్ నొక్కాలని తెలిపారు. అప్పుడు మీ సెల్‌ఫోన్‌కు వచ్చిన ఓటిపిని నమోదు చేసి సబ్ మిట్ నొక్కాలని, అప్పుడు మరల పెన్షనర్ అతెంటికేషన్ వస్తుందని, దాని కింద గీతపై ఉన్న ఫుల్ నేమ్ ఇన్ ఆధార్ స్థానంలో పేరు నమోదు చేయాలని సూచించారు. టైప్ ఆఫ్ పెన్షన్‌కు ఎదురుగా ఉన్న గీతపై సిపిఆర్ఎంఎస్ లైఫ్ సర్టిఫికేట్‌అయితే అదర్స్ అని నమోదు చేయాలని, అదే కోల్‌మైన్స్ పెన్షన్‌కు ఇచ్చే లైఫ్ సర్టిఫికేట్‌కైతే సర్వీస్ అని నమోదు చేయాలని తెలిపారు. డిస్బర్సింగ్ ఏజెన్సి ఎదురుగా ఉన్న గీతపై, ఏజెన్సీకి ఎదురుగా ఉన్న గీతపై సిపిఆర్ఎంఎస్ లైఫ్ సర్టిఫికేట్ కైతే సర్వీస్ అని నమోదు చేయాలని, ఆ తరువాత సాంక్షనింగ్ అథారిటీకి ఎదురుగా ఉన్న గీతపై, డిస్బర్సింగ్ ఏజెన్సీ ఎదురుగా ఉన్న గీతపై, ఏజెన్సీకి ఎదురుగా ఉన్న గీతపై సిపిఆర్ఎంఎస్ లైఫ్ సర్టిఫికేట్ కైతే సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ అని నమోదు చేయాలని, లేదా కోల్‌మైన్స్ పెన్షన్ స్కీం లైఫ్ సర్టిఫికేట్ కైతే మూడు గీతలపై కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ అని నమోదు చేయాలని తెలిపారు. తరువాత కింది గీతపై ఉన్న పిపిఓ ఇద్దరు కోల్‌మైన్స్ పెన్షన్ లైఫ్ సర్టిఫికేకైతే పెన్షన్ ఆర్డర్ నెంబర్‌ను, ఒక వేళ సిపిఆర్ఎంఎస్‌కైతే నెంబర్‌ను నమోదు చేసి స్పేస్ ఇవ్వకుండా పెద్ద ఇంగ్లీష్ ఇని నమోదు చేయాలని, అలాగే సిపిఆర్ఎంఎస్‌కు ఉద్యోగి భార్య లైఫ్ సర్టిఫికేట్‌కైతే కార్డు నెంబర్ నమోదు చేసి స్పేస్ ఇవ్వకుండా పెద్ద ఇంగ్లీష్ ఎస్‌ని నమోదు చేయాలని, పెన్షన్ అకౌంట్ నెంబర్ ఉన్న గీతపై బ్యాంక్ అకౌంట్ నెంబర్‌ను నమోదు చేయాలని తెలిపారు. దాని తరువాత రీ ఎంప్లాయిడ్ ఎస్, నో దగ్గర, అలాగే రీ మ్యారేజీ ఎస్, నో దగ్గర నో అని ట్రిక్ చేయాలని, తరువాత ఐ సర్టీఫైఔ దట్ అబో డిక్లరేషన్ ట్రూ అండ్ అక్యురేట్ బాక్స్‌లో, అలాగే ఐ అండ్ స్టాండ్ అగ్రి, దట్ ఎనీ పాల్స్ ఆర్ మిస్ లీడింగ్ ఇన్ఫర్మేషన్ వల్ జస్టీఫై మొదలగు మ్యార్ ఉన్న బ్యాక్స్‌లో ఎస్ అనే విధంగా ట్రిక్ చేసి సబ్‌మిట్ నొక్కాలని తెలిపారు. ఆ తరువాత పచ్చ బాక్స్‌తో కన్ ఫామ్ యూ హాయవ్ సెలెక్టెడ్ ఫాలోయింగ్ పిపిఓ జీవన్ ప్రమాన్ జనరేషన్ మొదలు మ్యాటర్ పక్క ఉన్న బాక్స్‌లో ట్రిక్ చేయాలని, అప్పుడు సెల్‌ఫోన్‌లో ముఖం పడేటట్లుగా కను రెప్పలు ఆడిస్తూ ఫొటోను కూడా సెల్‌పోన్ ప్రదర్శించే అవకాశం ఉందని, కాబట్టి నిజ మనిషిగా నిర్ధారించడానికి కను రెప్పలు ఆడించాలని, అప్పుడు జీవన్ ప్రమాన్ ధ్రువీకరించినట్లుగా ఫోన్‌కు మెసేజ్ వస్తుందని తెలిపారు. దానితో లైఫ్ సర్టిఫికేట్ సమర్పించడం పూర్తి అవుతుందని, ఒక వేళ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌ను ఫైల్ చేసుకోదలిచిన వారు సెల్‌ఫోన్‌కు వచ్చిన ఓటిపి ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, జీవన్ ప్రమాన్ ఫేస్ ఆప్‌లో అయిన అనేక కేంద్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగులు కూడా లైఫ్ సర్టిఫికేట్‌ను సమర్పించే అవకాశం ఉందని, కాబట్టి రిటైర్డు సింగరేణి కార్మికులు, ఉద్యోగులు కూడా సెల్ ఫోన్ జీవన్ ప్రమాన్ పేష ఆప్ ద్వారా లైఫ్ సర్టిఫికేట్‌ను సమర్పించుకొని ప్రయోజనం పొందాలని ఆయన సూచించారు.

# సిఎం కేసీఆర్ ఆశీర్వాదంతోనే రామగుండంలో మెడికల్ కాలేజీ

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ ఆశీర్వాదంతోనే రామగుండంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు అయ్యిందని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం ఆయన రామగుండం మెడికల్ కాలేజీని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మెడికల్ కళాశాల ప్రారంభంతో తన కళ నెరవేరిందని చెప్పారు. కాలుష్యానికి నిలయంగా ఉన్న రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం తాము పట్టుబడి సిఎం కెసిఆర్, మంత్రి కెసిఆర్‌ను ఒప్పించి రామగుండంకు మెడికల్ కళాశాలను మంజూరు చేయించామని అన్నారు. నియోజక వర్గంలో ప్రజల దశాబ్దాల కల అయిన మెడికల్ కళాశాలను తను సాధించినందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. 50 ఏళ్లలో జరగనిది తాను ఎమ్మెల్యేగా గెలిచిన మూడు సంవత్సరాల్లోనే సాధించానని అన్నారు. పారిశ్రామిక ప్రాంతానికి మెడికల్ కళాశాల రాకుండా ఎంతో మంది అన్ని అడ్డంకులు సృష్టించిన సిఎం కెసిఆర్ ఆశీర్వాదంతో సింగరేణి ద్వారా 500 కోట్లతో రామగుండంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయించామని అన్నారు. రామగుండం ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు ఏర్పడ్డ వారికి మెడికల్ కళాశాల ప్రాంతంలో కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు.

# శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పనిచేయాలి

**- సైబర్‌క్రైమ్‌లపై అప్రమత్తంగా ఉండాలి : ఏసీపీ గిరిప్రసాద్**



**రామగిరి, నవంబర్16, ప్రభాతవార్త:** శాంతిభద్రతల పరిరక్షణే ప్రధమ లక్ష్యంగా పని చేస్తూ, మహిళల సమస్యల పరిష్కారంకు ప్రాధాన్యత ఇవ్వాలని, అదే విధంగా సైబర్‌క్రైమ్‌లపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని గోదావరిఖని ఏసీపీ గిరిప్రసాద్ అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే బుధవారం రామగిరి మండలంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌ను గోదావరిఖని ఎసీపీ గిరిప్రసాద్ వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం రామగిరి పోలీస్‌స్టేషన్‌ను మంథని సీఐ గడిగోప్పుల సతీష్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ముందుగా ఎస్సై కటికే రవిప్రసాద్ పుష్పగుచ్ఛమించి స్వాగతం పలికారు. అపంతరం ఈ తనిఖీల్లో భాగంగా స్టేషన్‌ను ఎసీపీ గిరిప్రసాద్ తిరిగి పరిశీలించి, స్టేషన్‌లోని రికార్డ్స్, సిడి ఫైల్స్, తదితర పరిశీలించారు. స్టేషన్‌లో నమోదైన వివిధ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా క్రైమ్ టీం, పెట్రోలింగ్ టీం, కోర్టు డ్యూటీ టీం, బ్లూ కోర్టు టీం,



సిబ్బంది పని తీరును ఎస్సైని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిరంతరంగా శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా విధులు నిర్వహించాలన్నారు. అదే విధంగా సమస్యలపై వచ్చే మహిళల సమస్యలను సత్వరమే పరిష్కారించాలన్నారు. అలాగే నేరాల నియంత్రణలో భాగంగా ప్రతి గ్రామంలో సీసీ కెమోరాలు ఏర్పాటు దిశగా వాటి వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి గ్రామంలోని ప్రధాన సెంటర్‌లో సీసీ కెమోరాల ఏర్పాటు జరిగేలా కృషి చేయాలన్నారు. అదే విధంగా లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ప్రతి విధులు నిర్వహించాలన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజల్లో జరిగే సైబర్‌క్రైమ్‌లపై అవగాహను కలిగి, వారికి అవగాహణను కల్పింస్తూ, ప్రతి క్షణం సైబర్‌క్రైమ్‌లపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అదే విధంగా స్టేషన్‌లోని సిబ్బందికి ఏవైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వేంట మంథని సీఐ గడిగోప్పుల సతీష్, మహిళ ఎస్సై దివ్య, రామగిరి పోలీస్‌స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# తిమ్మాపూర్ మండలంలో షర్మిల పాదయాత్ర



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** తిమ్మాపూర్ మండలంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల ప్రజా ప్రస్థానం పాదయాత్రను వైయస్సార్ తెలంగాణ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అక్కనపల్లి కుమార్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ కంది వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం అల్గునూర్ పోరండ్ల గ్రామాల మీదుగా మానకొండూరు చేరుకుని సాయంత్రం నియోజకవర్గ కేంద్రంలో సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పాదయాత్రలో భాగంగా ఆయా గ్రామాల్లో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్థులు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ... దివంగత రాజశేఖర్ రెడ్డి ఇంకా తెలంగాణ జనం గుండెల్లో బ్రతికే ఉన్నారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన గొప్పనాయకుడు వైయస్సార్ అని, ప్రతి పేద కుటుంబానికి రాజశేఖర్ రెడ్డి పెట్టిన పథకాలు అందాయి అని, తెలంగాణలో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాలలో బెల్ట్ షాప్‌లు లేకుండా చేస్తానన్నారు. తెలంగాణ ప్రజలు రెండు సార్లు కేసీఆర్ ను సిఎం చేస్తే ప్రజల నెత్తిన టోపి పెట్టాడు అని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలోతొక్కిన మన కేసీఆర్‌ను ఏమనాలని ఎద్దేవా చేశారు. మిడ్ మానేరు ప్రాజెక్టు 80శాతం పూర్తి చేసిన నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని, కేవలం 20 శాతం మాత్రమే చేసిన కేసీఆర్ ప్రభుత్వం అని, మానకొండూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, స్వయంగా ఉద్యమకారుడు అయి ఉండి కూడా కళాకారులకు న్యాయం చేయడం లేదని స్థానిక ఎమ్మెల్యేను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అక్కనపల్లి కుమార్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ కంది వెంకట రమణా రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ బండమీది అంజయ్య, నియోజకవర్గ ఇంచార్జీ దుబ్బ నీరజతో పాటు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# పోడు భూముల సర్వే, గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించాలి

**- జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** పోడు భూముల సర్వే, గ్రామ సభలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ అలీ అన్నారు. బుధవారం రోజు జిల్లాలోని స్థానిక అంబేద్కర్ భవన్‌లో పోడుభూముల సర్వే, గ్రామసభలపై అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడే, ఐటిడిఎ పివో వరుణ్‌రెడ్డి, అటవీశాఖ అధికారి సునీల్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ జిల్లాలో పోడు భూముల సర్వే త్వరగా పూర్తి చేయాలన్నారు. శనివారం నుంచి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి సభలలో దరఖాస్తుల సందేహాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు. గ్రామసభలు నిర్వహించే ముందు గ్రామంలో టామ్‌టామ్ వేయించాలని, గ్రామసభకు వచ్చిన వారి హాజరును తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అధికశాతం అటవీ ప్రాంతం ఉన్నందున అడవులను సంరక్షించే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. కొత్తగా పోడు చేస్తే వెంటనే సమాచారం అందించే బాధ్యత పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఆయా గ్రామాల సర్పంచ్‌లపై ఉందని అన్నారు. మండలస్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఈవో ఎంపిడివోలు, అటవీశాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- వాషింగ్ మేషన్ను ప్రారంభించిన ఈడి.వెంకటేశ్వర్లు**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ అందరిదని సంస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, బస్సులను కడిగే యంత్రాన్ని ఇక్కడ ప్రారంభించుకోవడం సంతోషకరమని ఆర్టీసి ఈడి.వి.వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం జగిత్యాల డిపోను పరిశీలించిన ఈడి.వెంకటేశ్వర్లు ఆక్యుపెన్సీ తెచ్చిన ఆదర్శ ఉద్యోగులకు ప్రంశసా పత్రాలతో పాటు పారితోషికం అందజేశారు. ఈ సందర్భంగా ఈడి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్టీసిన బలోపేతం చేయడమే లక్ష్యంగా అందరి కృషి ఉండాలన్నారు. కరోనా కష్టకాలం తదుపరి క్రమక్రమేనా ఆర్టీసి పురోగతిలోకి చేరుతోందని అన్నారు. ఇలాగే అందరి సహకారంతో మరింత వృద్ధిలోకి ఆర్టీసిని తెద్దామని అన్నారు. రీజనల్ మేనేజర్ ఎండి.ఖుస్రాస్ ఖాన్, డిప్యూటీ ఆర్ఎం. చందర్‌రావు, డిప్యూటీ ఆర్ఎం.కవిత, ఈడి.సెక్రటరీ యుగంధర్, వేణు గోపాల్‌రెడ్డి, డిఎం వెంకట నర్సప్ప,ఎంఎఫ్ కవిత, సోషల్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ఉమారాణి, చంద్రయ్య, రమణలతో పాటు ఆర్టీసి ఉద్యోగులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల / కళాశాలలో మెగా హెల్త్ క్యాంప్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ ఆదేశాల మేరకు జిల్లా వైద్యాధికారి ఆధ్వర్యంలో డిప్యూటి డిఎంహెచ్ఓ హుజురాబాద్ పర్యవేక్షణలో జమ్మికుంటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల / కళాశాల యందు పైలెట్ ప్రాజెక్టు టెస్టింగ్ అండ్ స్క్రీనింగ్ నిర్వహించారు. ఆరోగ్య శిబిరంలో దంత, నేత్ర, సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు విద్యార్థులందరికి రక్త పరీక్షలు నిర్వహించారు. 471 మంది విద్యార్ధులకు విభిన్న వైద్య పరీక్షలు విద్యార్థులందరికి రక్త పరీక్షలు నిర్వహించారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, కమీషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్స్ ఈ మెగా హెల్త్ క్యాంప్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల / కళాశాల ప్రిన్సిపాల్ బత్తుల రామస్వామి, అదనపు ప్రాంతీయ సమన్వయ అధికారి సూర్య ప్రకాష్ రావు, జిల్లా సమన్వయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, వైద్యులు డాక్టర్ తులసీదాస్, డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ సురేష్, డాక్టర్ చొక్కయ్య, డాక్టర్ రమణారావు, డాక్టర్ అనిత, డాక్టర్ శిరీష, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సాజిద్, శంకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, పబ్బు రవీందర్, సూపర్‌వైజర్ ఆప్తమాలిక్ ఆఫీసర్స్ రఘుత్తమ్ రెడ్డి, జలంధర్, జగన్, సురేష్, ల్యాబ్ టెక్నిషియన్స్, చిన్న బాబు, రామకృష్ణ, ఆరోగ్య సిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కేటిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపిటిసిలు

**- సారంపల్లి ఎంపిటిసి భర్తకు బర్త్ డే విషెస్ తెలిపిన కేటిఆర్**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల ఎంపిటిసిలు మంత్రి కేటిఆర్‌ను హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు సారంపల్లి ఎంపిటిసి భర్త గుగ్గిళ్ళ ఆంజనేయులు తన జన్మదినాన్ని పురస్కరించుకొని మంత్రి కేటిఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటిఆర్ గుగ్గిళ్ళ ఆంజనేయులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భర్త పడగల రాజు, ఎంపిటిసిలు దుర్గా ప్రసాద్, కుంటయ్య, బుస్స స్వప్న లింగం, సిలివేరి ప్రసూన నర్సయ్య తదితరులు ఉన్నారు.

## 8 వేల పశువులకు ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాలు

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :**

ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల్లోని 18 గ్రామాల్లో సుమారు 8 వేల పశువులకు ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యాధికారిని డాక్టర్ రేణుక తెలిపారు. ముద్ద చర్మ వ్యాధి నివారణ కోసం రైతులకు మండలాలవారీగా అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలంగాణ ప్రభుత్వం, పశువైద్య, పశుసంవర్ధకశాఖల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాధి సూక్ష్మాతి సూక్ష్మ క్రిమి అయిన వైరస్ వలన సోకుతుందని, దోమలు, ఈగలు, గోమార్లు, పిడుదులు వంటి కీటకాల వలన వ్యాప్తి చెందుతుందన్నారు. గోజాతిలో ఎక్కువగా సోకుతుందని, గేదె జాతిలో కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. మిగతా జీవాల్లో ఈ వ్యాధి సంభవించదని, మనుషులకు వ్యాధి సోకదన్నారు. రెండు మూడు రోజులు పశువుకు జ్వరం వస్తుందని, శరీరంపై రెండు నుండి ఐదు సెంటీమీటర్లు గుండ్రంగా దద్దులు, కురుపులు వస్తాయన్నారు. ఆకలి మందగించడం, గంగడోలు కాళ్ళకు వాపు రావచ్చని, పాల ఉత్పత్తిలో తగ్గుదల ఉంటుందని చూడి పశువుల్లో అబార్షన్, మగ పశువుల్లో వ్యంధత్వం సంభవించవచ్చని తెలిపారు. వ్యాధి సోకిన పశువును వెంటనే మంద నుండి వేరు చేసి తక్షణ చికిత్స అందించాలన్నారు. బయో టీకాలు, పారాసిటామాల్ యాంటీ సేప్టీ అయింట్మెంట్లతో చికిత్స అందించాలని, కొత్త పశువులను 15 రోజులు వారంటైన్ చేసిన తర్వాతనే మందలో చేర్చుకోవాలన్నారు. వ్యాధి సోకకుండా పశువులకు బోట్ పార్క్ టీకాలు వేయించాలని, గోమార్లు పిడుదుల నివారణకు పాకలో క్రిమిసంహారక మందు చల్లాలని కొట్టాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కీటకాలు పెరగకుండా పొగ వేయాలని తెలిపారు.



## అయ్యప్ప దేవాలయంలో ధ్వజారోహణం

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :**

ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్‌పూర్ శ్రీహరిహరపుత్ర అయప్ప దేవాలయంలో మండల పూజ మహోత్సవ కార్యక్రమాలను శ్రీను గురుస్వామి ఆధ్వర్యంలో బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఈ నెల 16 నుండి డిసెంబర్ 26 వరకు ఆలయంలో విశేష పూజలు నిర్వహించనున్నట్లు గురుస్వామి శ్రీను తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం ఉదయం 5.30ని.లకు సుప్రభాత సేవ, గణపతి పూజ, గణపతి హోమం, అదత్యాధి నవగ్రహ హవనం, అయ్యప్పస్వామివారి మూలమంత్ర హవనం, ధ్వజారోహణం, సుబ్రహ్మణ్యం పూజ, పరివార దేవతపూజ, స్వామవారికి పంచామృతంచే విశేష అభిషేకం, కనకాభిషేకం, పుష్పాభిషేకం, మహా నివేదన, మహిళలచే మంగళహారతులు, మంత్రపుష్పం, బిక్ష(అన్నప్రసాద) కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గీత సత్సంగ సదనం అధ్యక్షులు బ్రహ్మాచారి కొండం, లక్ష్మారెడ్డి ప్రవచనాలు దేవాలయ ప్రధాన అర్చకులు మారింగటి పురుషోత్తమచారి మంత్రోచ్చారణలు కన్నులవిందుగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాజన్న ఎల్లారెడ్డిపేట,



## జ్ఞానదీప్ హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :**

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో గల జ్ఞానదీప్ హైస్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలను బోధించారు. బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారుల వేషధారణ పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రిగా ఎల్.శ్రావ్య, విద్యాధికారిగా ఎండీ నూర్ కౌనిన్, పాఠశాల ప్రిన్సిపాల్‌గా ఎం.శ్రీహర్ష, వైస్ ప్రిన్సిపాల్‌గా ఎం.అశ్వితలు వ్యవహరించారు. బెస్ట్ ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు ఆట పాటలు, నృత్యాలతో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు రేపటి భావి భారత పౌరులని, సమాజ నిర్మాతలన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ రిన్సి జార్జ్, ఎవో పద్మావతి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## బీజేపీ మండల కార్యవర్గ సమావేశం

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

బీజేపీ ముస్తాబాద్ మండల కార్యవర్గ సమావేశం స్థానిక మాతృశ్రీ ఫంక్షన్ హాల్‌లో మండల అధ్యక్షుడు కస్తూరి కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో త్వరలో చేపట్టనున్న పల్లె గోస-బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా నిర్వహించాల్సిన కార్యక్రమాల గురించి చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం నియోజకవర్గం మొత్తం జరుగుతుందని అందులో భాగంగా ముస్తాబాద్ మండలంలో రెండు రోజుల పాటు అన్ని గ్రామాల మీదుగా అయిదు వందల బైకులతో బైక్ ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలందరూ భాగస్వాములు కావాలని అదేవిధంగా బూత్ స్థాయి అధ్యక్షులు సీనియర్ నాయకులు, మండల, జిల్లా, రాష్ట్ర, బాధ్యులు తప్పకుండా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కార్యవర్గ సమావేశం తీర్మాణించామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కోలా కృష్ణ, మండల ఉపాధ్యక్షులు ఎదునూరి గోపి, రమేష్, పట్టణ అధ్యక్షులు మెంగని మహేందర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు కుడుకల జనార్ధన్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు వరి వెంకటేష్, ఓబిసి మండల అధ్యక్షుడు మల్లేష్, దళితమోర్చా అధ్యక్షుడు తిరుపతి, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు బాదావత్ నరసింహ, సీనియర్ నాయకులు సుధాకర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ తిరుపతి, పీఏసిఎస్ డైరెక్టర్ ఎల్ల గిరిధర్‌రెడ్డి, చిగురు వెంకన్న, ఓరగంటి సత్యం, శీలం శ్రీధర్, ప్రశాంత్, అజయ్, బీజేవైఎం నాయకులు మద్దికుంట రమేష్, హర్షవర్ధన్, మహేందర్, రాజంబాబు, మహేష్, బోయిని వేణు, అజయ్, బాలు, ప్రశాంత్, దాసారం సాయి తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీ, యుఆర్ఎస్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

రాష్ట్రంలోని కస్తూర్బా, అర్బన్ రెసిడెన్షియల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో టిపిటిఎఫ్ మూడు దశల పోరాటానికి పిలుపునిచ్చింది. అందులో భాగంగా మండల కేంద్రంలోని కేజీబీవీ ఎదుట టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు




ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు డి.హన్మంతరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి, రెగ్యూలర్ సిబ్బందిగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, గురుకుల ఉపాధ్యాయులతో సమానంగా జీతభత్యాలు చెల్లించాలని, 27 సాధారణ సెలవులు, పిల్లల సంరక్షణ సెలవులు కల్పించాలని, సర్వీస్ సెలవు నిబంధనలు రూపొందించి, అమలు చేయాలని, రాత్రి విధుల నుండి తొలగించి, కేర్ టేకర్లను నియమించాలని, ఆరోగ్య కార్డులను అమలు చేయాలని, సీనియారిటీని నిర్ధారించి, సేవలను క్రమబద్దీకరించాలని, బదిలీలు చేపట్టాలని, ప్రత్యేక అధికారులను ఆదర్శ పాఠశాలల నిర్వహణ బాధ్యతలను తొలగించాలని, పార్ట్ టైమ్ ఉద్యోగులను ఫుల్ టైమ్ ఉద్యోగులుగా గుర్తించి వేతనాన్ని పెంచాలని పలు డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగిరాకపోతే జిల్లా, రాష్ట్రస్థాయిలలో తమ పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మధు, టిపిటిఎఫ నాయకులు సిహెచ్.రాజిరెడ్డి, విజయ్, రమేష్ కిరణ్, శ్రీనివాస్, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం అవసరం

**-కనీస వేతనంతో పాటు పెన్షన్స్ సౌకర్యం కల్పించాలి**

**-టియుడబ్ల్యుజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా**

**వేములవాడ, ప్రభాతవార్త :**

జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం అవసరం అని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, వేములవాడ ప్రెస్ క్లబ్ టీయూడబ్ల్యుజేహెచ్143 కన్వీనర్ లాయక్ పాషా అన్నారు. జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతియ స్థాయి జర్నలిస్టు సమాజానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరిస్తున్న జర్నలిస్టులకు, జర్నలిస్టు సమాజానికి భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులను నడి రోడ్డుపై అతి కిరాతంగా నరహంతకులు హతమారుస్తున్న ఘటనలను అభ్యుదయవాదులు, జాతీయతావాదులు ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగ భద్రత లేని జర్నలిస్టుల కుటుంబాల పరస్థితి దయనీయంగా ఉందని విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టు సమాజానికి భద్రతను కల్పిస్తూ ఓ ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. దశాబ్దాల కాలం జర్నలిస్టు వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న జర్నలిస్టులకు కనీస వేతనం, పెన్షన్ సదుపాయాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఫోర్త్ పిల్లర్‌గా భావించే పత్రిక రంగానికి రాబోయే రోజులోల మంచి రోజులు రావాలని ఆకాంక్షించారు.

## సిఐటియు మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల గోడ పత్రికను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం అశోక్ మాట్లాడుతూ ఈ నెల 18, 19 తేదీలలో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. హనుమకొండలో జరిగే సభలకు సిరిసిల్ల, వేములవాడ నుండి మున్సిపల్ కార్మికులందరూ తరలిరావాలన్నారు.



# కష్టపడిన నాయకులకే పదవులు ఇవ్వాలని జడ్‌పి చైర్‌పర్సన్ విజయకు వినతి పత్రం

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పదవి తన సతీమణి గుల్లి విదిసారానికి కేటాయించాలని కరీంనగర్ జడ్‌పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయకు టిఆర్‌ఎస్ సీనియర్ కార్యకర్త గుల్లి ప్రతాప్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టిఆర్‌ఎస్ సీనియర్ కార్యకర్తగా పనిచేస్తున్న నేను జమ్మికుంట పట్టణంలో టిఆర్‌ఎస్ పార్టీలో మొదటి నుండి టిఆర్‌ఎస్ విద్యార్థి విభాగం, టిఆర్‌ఎస్ పార్టీ యువజన విభాగంలో పార్టీ కోసం కష్టపడి పనిచేయడం జరిగిందని అన్నారు. ఇంత వరకు నేను పార్టీ సంబంధించిన ఎటువంటి పదవి కూడా ఆశించలేదని, తెలంగాణ ఉద్యమ సమయంలో పార్టీకి ఎంతగానో పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేశానన్నారు. అదే విధంగా కొన్ని సందర్భాల్లో చాల సార్లు లాఠీ దెబ్బలు తిని పార్టీ కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం పనిచేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఏ ఎలక్షన్స్ జరిగినా ప్రచారం చేయడం జరిగిందని అన్నారు. ఇటీవల జరిగిన హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ఇతర పార్టీ నాయకులు నాపై కేసులు పెట్టి ఇబ్బందులు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు మాకు అవకాశం ఇచ్చి ప్రజలకు మరింత సేవ చేసే విధంగా సహకరించాలన్నారు. స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్‌సి మహిళగా రిజర్వేషన్ రావడంతో తన భార్య గుల్లి విదిసారానికి అవకాశం ఇవ్వాలని అన్నారు. నేను సాధారణ ఎలక్షన్స్‌లో, మధ్యంతర ఎలక్షన్స్‌లో పార్టీ కోసం పార్టీ జెండాను మోసుకుంటూ టిఆర్‌ఎస్ పార్టీ కోసం ఎల్లావేళలా కష్టపడడం జరిగిందని అన్నారు. రానున్న రోజులలో మరింత కష్టపడుతూ ఎల్లప్పుడు ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండి అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ జిల్లా నాయకులు చిన్నాల శ్రీకాంత్, మంద రాజేష్, దేవునూరి వినయ్, వినీత్, గుల్లి కుమార్, గోలి వంశీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దోపిడికి పాల్పడిన ఇద్దరు వ్యక్తుల అరెస్టు

**మల్యాల, ప్రభాత వార్త:**
ఈనెల 12న మల్యాల మండలం కొంపల్లి గ్రామానికి చెందిన వస్తాం శంకర్ అనే వ్యక్తిని భూత వైద్యం చేయాలని పిలిపించి అతని మెడలోని బంగారు గొలుసు, చేతి బ్రాస్ లైట్ లాక్కొని పరారైనా ఇద్దరు నిందితులను మల్యాల పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం జగిత్యాల డిఎస్‌పి ప్రకాష్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మల్యాల, నూకపల్లి వరద కాలువ వద్ద సిఐ రమణ మూర్తి ఆధ్వర్యంలో ఎస్ఐ చిరంజీవి పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా మోటార్ బైక్‌పై ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా వారిని అదుపులోకి తీసుకుని విచారించగా ఈనెల 12న కొండగట్టు ప్రాంతంలో శంకర్ అనే వ్యక్తిని కథలాపూర్ మండలం కలికోటకు చెందిన పత్రి రమేష్, పత్రి రాజు అనే వ్యక్తులు పిలిపించుకుని తమ బంధువులకు ఆరోగ్యం బాగోలేదని వారికి నయం చేయాలని నమ్మించి భూత వైద్యన్ని చెట్లపొదలలోకి తీసుకెళ్ళి శంకర్ మెడలోని రెండు తులాల బంగారు గొలుసు, చేతి బ్రాస్‌లైట్ లాక్కెల్లారని డిఎస్‌పి వివరించారు. సదరు నగలను కరీంనగర్‌లో అమ్ముదానికి బైక్‌పై వెళ్తుండగా పోలీసులు తనిఖీలు చేస్తుండగా వీరు పట్టుబడినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిఐ రమణ మూర్తి, ఎస్ఐ చిరంజీవితో పాటు కానిస్టేబుళ్ళు తిరుపతి, పాల్గొన్నారు.




# సఫాయి కార్మికుడు తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు

## -- సర్పంచ్

**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామంలో గత మూడు రోజులుగా దాశరపు లచ్చయ్య అనే గ్రామ పంచాయితీ కార్మికున్ని విధుల నుంచి తొలగించారని దీక్షా చేస్తూ సర్పంచ్ దాసారపు సుజాత లక్ష్మణ్‌పై తప్పుడు ఆరోపణలు చేశారని సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులతో విలేకరుల సమావేశంలో బుధవారం మాట్లాడుతూ... ఆ కార్మికుడు సరిగా పనిచేయకపోవడం, విధులకు హాజరు కాలేకపోవడం తో పాటు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కాలు ఆపరేషన్‌కు ఆసుపత్రికి వెళ్ళడం జరిగిందన్నారు. చికిత్స అనంతరం విధులకు రావాలని సమాచారం పంపిన రాకపోవడతో విధుల నుంచి తొలగించి గ్రామస్తులతో గ్రామ సభ నిర్వహించి వేరే వ్యక్తిని తీసుకోవడం జరిగిందన్నారు. మాపై తప్పుడు ఆరోపణలతో పంచాయితీ ముందు దీక్ష చేయడం సరికాదన్నారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులు మధు, కుమార్ రెడ్డి, శ్రీలత, రమ్య, రాజుతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల డంపింగ్ యార్డును సందర్శించిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
సిరిసిల్ల పట్టణంలోని డంపింగ్ యార్డు ను బుధవారం జమ్మికుంట



మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు సందర్శించారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలో వెలువడే వ్యర్థాలు, తడిచెత్త, పొడి చెత్త లాంటి వాటి ద్వారా పట్టణ ప్రజల ఆరోగ్యర్థం సిరిసిల్ల పట్టణంలో గల డంపింగ్ యార్డ్‌ను మున్సిపల్ కమీషనర్ సమ్మయ్యతో కలిసి చెత్త సేకరణ విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావుతో పాటు కమీషనర్ సమ్మయ్య, డిఈ ప్రభాకర్, ఏఈ చంద్రకళ, శానిటేషన్ ఇన్స్పెక్టర్ బోల్ల సదానందం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 10వేలకు పైగా విరాళాలు ఇచ్చిన దాతల పేర్లు శాశ్వతంగా లిఖించబడతాయి

## -- ఆకుల రాజేందర్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
ఆబాది జమ్మికుంటలో నూతనంగా నిర్మాణం అవుతున్న శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామి ఆలయానికి అనేక మంది దాతలుగా ముందుకు వచ్చే నిర్మాణంలో ముందున్న వారందరికి ఆకుల రాజేందర్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



ఆలయ నిర్మాణానికి దాతలుగా విరాళాలుగా 10వేల రూపాయల పైన దాతల పేర్లు శాశ్వతంగా లిఖించబడతాయని తెలిపారు. వస్తూ రూపేనా ఇచ్చిన, విగ్రహాలు రూపేనా కావచ్చు, ఆభరణాలు కావచ్చు ఇంకా అనేక రకాల మైనటువంటి వస్తువులు కూడా లిఖించబడతాయన్నారు. ఇప్పటి వరకు అనేక మంది భక్తులు డబ్బులు రూపంలో ఆలయ నిర్మాణానికి సాయపడ్డ వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా జనవరిలో జరగోయే ప్రతిష్ట వరకి 10వేల రూపాయలు పైన ఇచ్చిన దాతల పేర్లు లిఖించబడతాయని తెలిపారు. కావున వివరాలు ఇవ్వాలి అనుకున్న భక్తులు ప్రతిష్ట లోపే ఇచ్చి ఆ లక్ష్మి చెన్నకేశవ స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# పబ్లిక్ టాయిలెట్స్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట పట్టణ ప్రజలకు అనునిత్యం పలు పరిసర గ్రామాల నుంచి జమ్మికుంటకు వచ్చే ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా ప్రజల అవసరం కోసం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి 5వ వార్డు పాత రైల్వే గేట్ దగ్గర బుధవారం పబ్లిక్ టాయిలెట్స్ ను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు.



ఈ కార్యక్రమంలో కమీషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, స్థానిక కౌన్సిలర్ పిట్టల శ్వేత రమేష్, ఎలగందుల స్వరూప శ్రీహరి, దేశిని రాధ సదానందం, డిఈ ప్రభాకర్, ఏఈ చంద్రకళ, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం నాయకులు

**వేములవాడ, ప్రభాతవార్త :**
రాజన్న ఆలయ ఉద్యోగులకు సంబంధించిన ప్రమోషన్స్, ఇతర



సమస్యల గురించి వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబును బుధవారం ఆలయ ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజన్న ఆలయ ఉద్యోగుల సమస్యలు కొన్ని పరిష్కా రమైనాయని, మిగతా సమస్యలు కూడా పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సిరిగిరి శ్రీరాములు, టీఎన్జీవో కేంద్ర కార్యవర్గ సభ్యులు ఉపాధ్యాయుల చంద్రశేఖర్ ఉన్నారు.

# బిజెపి హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్‌గా గౌతమ్ రెడ్డి

**వీణవంక, ప్రభాత వార్త:**
హుజురాబాద్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్‌గా బుధవారం వీణవంక మండలం ఎలబాక గ్రామానికి చెందిన సీనియర్ నేత మాడ గౌతం రెడ్డిని నియమించారు. నా నియామకానికి కృషి చేసిన ఎంపి బండి సంజయ్, ఎమ్మెల్యే ఈటల, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు సంపత్ రావుతో మండల నేతలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎలబాక గ్రామంలో బిజెపి నేతలు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

# బిజెపి జిల్లా కార్యదర్శిగా నర్సింహా రాజు

**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన బిజెపి నేత చెన్న మాధవుని నర్సింహా రాజును బుధవారం జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి జిల్లా కార్యదర్శిగా నియమించారు. నా నియామకానికి కృషి చేసిన ఎంపి బండి సంజయ్, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు ఆదిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపాడు.



# ఆర్టీసీ బస్ డిపోలో ఉద్యోగుల ఆత్మీయ అభినందన సభ

**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ ఆర్టీసీ డిపోలో ఉద్యోగుల ఆత్మీయ అభినందన సభ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కండక్టర్ సిహెచ్ రవి, బిబి లక్ష్మి, ఏవి స్వామి, పి.నారాయణ విసి పాని, ఆఫీసు సూపరిండెంట్ శ్రీనివాస్‌రెడ్డికి డిపో మేనేజర్ భీంరెడ్డి ప్రశంసా పత్రాలు అందించారు.

## మంత్రి సత్యవతి రాథోడ్‌ను కలిసిన
# బోథ్ ఎమ్మెల్యే

బోథ్,ప్రభాతవార్త:



జీవో 170 ద్వారా బోథ్ నియోజక వర్గంలో గిరిజన గ్రామాల రోడ్లకు రూ.42.29 కోట్లను మంజూరు చేసినందుకు రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వీరి వెంట రైతు బంధు సమితి మండల అధ్యక్షులు గోక జీవన్‌రెడ్డి ఉన్నారు.

## వికలాంగులకు అంత్యోదయ కార్డులు
# మంజూరు చేయాలి

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని దివ్యాంగులకు అంత్యోదయ కార్డులు మంజూరు చేయాలని బుధవారం వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ అతికోద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించి ఎమ్మార్వో విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఎవ్వడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ మహెబుబ్, మండల అధ్యక్షులు ఎం. రాజేశ్వర్, కోశాధికారి డి. రమేష్ పాల్గొన్నారు.

## జైనథ్ పాఠశాలను సందర్శించిన
# రీజనల్ జాయింట్ డైరెక్టర్

జైనథ్, ప్రభాతవార్త:



జైనథ్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలను మధ్యాహ్నం ఉన్నత పాఠశాలను జైనథ్ పాఠశాల సముదాయ సమావేశాన్ని రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్‌జేడీ) సత్యనారాయణరెడ్డి సందర్శించారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలు ఏవిధంగా జరుగుతున్న విధానాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల యొక్క ప్రగతిని వారం వారం రివ్యూ చేసుకొని, ఆ ప్రగతిని స్టూడింట్ లెర్నింగ్ ట్రాకర్ ఆప్‌లో నమోదు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఆర్‌జేడీ వెంట జిల్లా సెక్టోరియాల్ అధికారి కంటే నర్స య్య, ప్రధానోపాధ్యాయులు పోరెడ్డి అశోక్, ఉన్నత పాఠశాల జైనథ్ ప్రధానోపాధ్యాయులు మద్ది లస్మన్న, డీఈఒ సీసీ రాజేశ్వర్, ఉపాధ్యాయులు, కాంప్లెక్స్ సీఆర్‌పీ డి సుభాష్ పాల్గొన్నారు.

## తరగతి గదిలో కృత్యధార
# పద్ధతిలో బోధించాలి

- కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పొద్దుటూరి లక్ష్మారెడ్డి

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మేడిగూడ కెనాల్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులకు ఒక రోజు శిక్షణ నిర్వహించారు. మేడిగూడ కెనాల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పొద్దుటూరి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పాఠశాల సముదాయ పరిధిలోని ఉపాధ్యాయులకు ఒక రోజు సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. పాఠశాలలో జరుగుతున్న ఎఫ్ఎల్ఎన్ గురించి చర్చించామని తెలిపారు. తెలుగు, గణిత విషయాల మాదిరి పాఠ్యాంశాలను ఉపాధ్యాయులు బోధించారన్నారు. ప్రతి పాఠ్యాంశాన్ని బోధించేటప్పుడు తప్పని సరిగా కృత్యధార పద్ధతిలో బోధించాలన్నారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ కార్యదర్శి, ఉపాధ్యాయులు రాంచందర్, సీఆర్‌పీ రాజు, ఆర్‌పీలు ప్రవీణ్, అరుణ్ రాజ్, పెంటపర్తి ఊశన్న, వినోద్, భావాని, ఆనంద్ పాల్గొన్నారు.

## మంత్రి హరీశ్‌రావును కలిసిన
## సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి

బోథ్, ప్రభాతవార్త:



ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావును బుధవారం హైదరాబాద్ తన నివాసంలో బోథ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బందారి శ్రీధర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మంత్రి మండలంలోని పలు గ్రామ పంచాయతీ సమస్యలను అడిగి తెలుసు కున్నారు. చిన్న చిన్న గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాలు లేక రోడ్లపై చెట్ల కింద గ్రామ సభలు నిర్వ హించాల్సి వస్తుందని, దాదాపు 18 గ్రామ పంచాయతీల్లో నిధులు లేక అభివృద్ధి పనులు కొనసాగట్లేదని మంత్రితో శ్రీధర్‌రెడ్డి విన్నవించారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలో గ్రామ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టేలా చూస్తామని ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే శ్రీధర్ తండ్రి ముత్యంరెడ్డిన మంత్రి హరీశ్‌రావ్ గుర్తుకు చేశారని తెలిపారు.

## కర్నూలుకు చేరుకున్న అయ్యప్ప
## స్వాముల పాదయాత్ర

జైనథ్, ప్రభాతవార్త:

మండలంలోని దీపాయిగూడ అయ్యప్ప స్వాములు చేపట్టిన సువర్ణభూమి శబరిమల ఆరోగ్య మహా పాదయాత్ర బుధవారం కర్నూలు జిల్లాలోని పాప్లి అనే గ్రామానికి చేరుకున్నారు. ఈ పాదయాత్ర 21వ చేరుకుంది. ఈ కార్యక్రమంలో కొండా ప్రకాష్ గురుస్వామి, యల్ల లింగారెడ్డి గురుస్వామి, లోక కరుణాకర్‌రెడ్డి స్వామి, ఏముల అరుణ్‌కుమార్, ఆవుల కిష్టన్న, చెన్న లింగన్న, అల్లూరి ప్రమోద్‌రెడ్డి, మేకల ఆకాష్, సోపన్ మహరాజ్ పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలధారణలో
# మున్సిపల్ చైర్మన్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



పట్టణంలోని ప్రసిద్ధ బెల్లూరి అయ్యప్ప స్వామి ఆలయంలోను భక్తులు గురుస్వాముల సమక్షంలో దీక్షధారణ గావిస్తుండడంతో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంటోంది. ఇందులో భాగంగానే బుధవారం ఉదయం మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అయ్యప్ప దీక్షను స్వీకరించారు. వేద పండితుల ఆశీర్వచాలను అందుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం కౌన్సిలర్లు బండారి సతీష్, లక్ష్మణ్, నాయకులు వేణుగోపాల్ యాదవ్ మాలను ధరించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్య దర్శులు సూర్యకాంత్, రవీందర్, నరేష్‌లతో పాటు పలువురు గురు స్వాములు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త



## కేజీబీవీలో సమస్యను తీర్చిన బలరాం జాదవ్

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన కస్తూర్బా బాలికల పాఠశాల ఉపాధ్యాయుల ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఉపాధ్యాయులు అన్నారు. పాఠశాల భవన నిర్మాణం పూర్తి చేయకపోవడం వల్ల పడుకునే గదులలో కిటికీలు మూసి వేయక చలితో రాత్రిళ్లు మెలుకొని ఉండాల్సిన పరిస్థితిని విద్యార్థినులు బలరాంతో వారి సమస్యలను చెప్పారు. ఆ సమస్యను అర్థం చేసుకొని శీతాకాలం కావడంతో చలి ఎక్కువగా ఉండడం వల్ల విద్యార్థులు తట్టుకోలేక పోతున్నారని, ఈ సమస్యల నుంచి విద్యార్థులను బలరాం జాదవ్ సొంత ఖర్చులతో కిటికీలకు తాత్కాలిక మరమ్మతులు చేయించాచరు. అందుకుగాను విద్యార్థులు ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు.

## తెరిచిన లక్ష్మీపూర్ కుడి
## కాల్వ డ్యామ్ గేట్లు

జైనథ్, ప్రభాతవార్త:



లక్ష్మీపూర్ డ్యామ్ కుడి కాలువ గేట్ మరమ్మతులను ఎమ్మెల్యే జోగురామన్న ఆదేశాలతో పశ్చిమగోదావరి నుంచి వచ్చిన రిస్క్ టీం గేట్లను తెరిచారు. బుధవారం నుంచి రైతులకు నీరు అందించడం జరుగుతుందని ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్ అన్నారు. ఇందుకు కృషి చేసిన రైతుబంధు మండల అధ్యక్షులు సరసం లింగారెడ్డి, ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకటరెడ్డి, కాపిరి సర్పంచ్ రమేల వెంకటరెడ్డి, మాకోడా సర్పంచ్ వెంకన్న, బెల్లూరి సర్పంచ్ కిషన్, జైనథ్ మండల రైతుల తరపున ధన్యవాదాలు తెలిపారు.

## మాదిగల అందరికీ దళితబస్తీ అందించాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మాదిగ జాతికి అన్యాయం చేసే విధంగా కొంత మంది వ్యవహరిస్తున్నారని ఆదిలాబాద్ జిల్లా మాదిగ సంక్షేమ సంఘం కార్యదర్శి గాలిపెల్లి నాగన్న అన్నారు. మావల మండలంలోని పలువురు నాయకులు వారికి సన్నిహితంగా ఉన్న వారి పేర్లను దళిత బస్తీలో గాని దళిత బందులో గాని పేర్లను నమోదు చేసి నిరుపేద వాళ్లను పట్టించుకోకుండా రాజకీయ లబ్ధి కోసం ఎవరికి సమాచారం ఇవ్వకుండా గ్రామ సభను ఏర్పాటు చేశామన్నారు.త్వరలో మావల గ్రామంలో గ్రామ సభను ఏర్పాటు చేసి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, స్థానిక తహసీల్దార్, ఎంపీడీఓలు దగ్గరుండి సభను నిర్వహించాలని బుధవారం ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్‌కు, తహసీల్దార్, ఎంపీడీఓలకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో అడెల్లు, అశోక్, నాగన్న, దత్తు, కనకయ్య, దేవాదాస్, పోశెట్టి పాల్గొన్నారు.

# ఏడుగురు దొంగలను పట్టుకున్న ఖానాపూర్ పోలీసులు

**- వివరాలను వెల్లడించిన డీఎస్పీ జీవన్‌రెడ్డి**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని గోసంపల్లి గ్రామం వద్ద ఖానాపూర్ పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న ఆటో బిఎస్‌వో టిఎస్ 18టి 1081 ను తనిఖీలు చేయగా అందులో 2 లక్షల రూపాయల విలువ గల ఇనుప రాడ్లు, పైపులు, పట్టీలు ఉన్నట్లు గుర్తించి ఆటోలో ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు నిర్మల్ డీఎస్పీ జీవన్‌రెడ్డి తెలిపారు. వీరిని విచారించగా మొత్తం ఏడుగురు వ్యక్తులు ఉన్నట్లు గుర్తించారు. వారిని కూడా అదుపులోకి తీసుకున్నామని, దొంగతనం చేసిన వస్తువులు దేవునిగూడెం వద్ద గంగాపూర్ బ్రిడ్జి నిర్మాణానికి వాడే ఇనుప సామాన్లు దొంగలించి గోసంపల్లిలో అమ్మడానికి తీసుకెళ్తున్నామని పట్టుబడ్డ వ్యక్తులు ఒప్పుకున్నారని తెలిపారు. వారిని విచారించగా కొన్ని రోజుల క్రితం ఖానాపూర్ మండలంలోని వివిధ గ్రామాలలో రైతుల వ్యవసాయ కరెంటు మోటార్లు దొంగలించినట్లు ఒప్పుకున్నారు. వీటన్నింటిని గోసంపల్లె గ్రామంలోని ఇనుప సామాన్ దుకాణం పత్రి సంతోష్‌కు అమ్ముకున్నామని వారు తెలిపారని వివరించారు.

## నిర్మల్ వార్త

## బీజేపీ పార్టీ బలోపేతానికి కృషిచేద్దాం

**- ఎంపీ సోయంబాపురావు**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



భారతీయ జనతాపార్టీ బలోపేతానికి కృషి చేద్దామని బోస్లె మోహన్‌రావు పటేల్ అన్నారు. బుధవారం భైంసా పట్టణంలోని స్థానిక దారాబ్జి జిన్నింగ్ ఫ్యాక్టరీలో బోస్లె మోహన్‌రావు పటేల్ సమావేశం నిర్వహించి బీజేపీ పార్టీ బలోపేతం కోసం ముధోల్ తాలూకాలోని ఇతర పార్టీల నేతల చేరికలు ఉంటాయని చర్చించడం జరిగింది. పార్టీ బలోపేతం కోసం కొత్తవారు వచ్చి చేరితే పార్టీ బలోపేతం అవుతుందని తెలిపారు. పార్టీలోకి ఎవరు వచ్చినా పార్టీ సాదర స్వాగతం పలుకుతుందని అన్నారు. దీనికి ఎంపీ సోయంబాపురావు సానుకూలంగా స్పందించి మోహన్‌రావు పటేల్‌కు అభినందనలు తెలపడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో హరినాయక్, బిజెపి జిల్లా జనరల్ సెక్రటరీ పెండ్‌పల్లి గంగాధర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కపిల్, కౌన్సిలర్లు గాలి రవి, నగరం దశరథ్, అల్లం దిలీప్, ముధోల్ అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, సత్యనారాయణ, సుభాష్ పటేల్ మాజీ ఎంపిపి, గంగాధర్, మాణిక్, భాజన్నోల్ల సాయినాథ్, స్వామి, హరీష్, రామకృష్ణ, సారథి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరణకే కార్డెన్ సెర్చ్

*ముథోల్,ప్రభాతవార్త :*



శాంతి భద్రతల పరిరక్షణకే కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని ముథోల్ సీఐ వినోద్ వెల్లడించారు. బుధవారం ఉదయం మండల కేంద్రమైన ముథోల్‌లోని వమాలక్ష్మి గల్లీ,బట్టి గల్లీలో జిల్లా ఎస్పీ ప్రవీణ్‌కుమార్, ఏఎస్పీ కిరణ్ కారే ఆదేశాల మేరకు శాంతి భద్రతల చర్యల్లో భాగంగానే కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేని 105 ద్విచక్ర వాహనాలు, ఆటోలు 8 , వ్యాన్ 2, కార్ 1 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణ, అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు కమ్యూనిటి కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కొత్త వ్యక్తుల వద్ద వాహనాలు కొనవద్దని సూచించారు. గ్రామాలోలన అపరిచిత వ్యక్తులు తిరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. వాహనాలకు పెండింగ్ చాలనా, సరైన వాహనపత్రాలు, హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ తిరుపతి, తానూర్ ఎస్ఐ విక్రమ్, 100 మంది పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో పుస్తక ప్రదర్శన

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



55వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం రోజు పుస్తక ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.భీమారావు మాట్లాడుతూ పుస్తక ప్రదర్శన వల్ల విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షలు, ప్రభుత్వ ఉద్యోగాలపై ప్రచురించబడిన కొత్త పుస్తకాలపైన అవగాహన పెరుగుతుందని అన్నారు. లైబ్రేరియన్ ఆర్ నాగేశ్వర్, ఎలక్ట్రానిక్ వనరులు, పోటీ పుస్తకాలు వ్యక్తిత్వ వికాస పుస్తకాలు కూడా చదవడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. కళాశాల అధ్యాపకులు పిజి రెడ్డి, రమాకాంత్ గౌడ్, డా.శంకర్, పవన్, ఉమేష్, దిలీప్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పీడీ ఉపాధ్యాయుడికి సన్మానం

*కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతగూడలో పీడీ ఉపాధ్యాయుడు సాంబశివరావును ఘనంగా సన్మానించారు. ఫిజికల్ డైరెక్టర్ ఉపాధ్యాయుడు(పీడీ) సాంబశివరావు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులైన సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతగూడ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు శంకరయ్య, ప్రధానోపాధ్యాయులు కె సుధాకర్, ఉపాధ్యాయులు బి.శ్రీనివాస్, వి.గులాబ్‌రావు, దుర్గం మోహన్, ప్రదీప్, శ్రీను, శైలజ, వేకువ ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**వేకువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతగూడలో పదో తరగతి విద్యార్థులకు వేకువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మోటివేషన్ తరగతులు నిర్వహించారు. నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షకులు చంద్రశేఖర్ పదో విద్యార్థులకు జీవిత నైపుణ్యాలపై, లైఫ్ టైమ్ మేనేజ్‌మెంట్, భవిష్యత్ ప్రణాళిక, ఏకాగ్రతతో ఎలా చదవాలి, జ్ఞాపక శక్తిపై అవగాహన కల్పించారు. అనంతరం శిక్షకులు చంద్రశేఖర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు.

## సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

*ముథోల్,ప్రభాతవార్త :*



సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని ముథోల్ మండల తెరాస అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్ అన్నారు. అంతర్జాతీయ ప్రెస్ దినోత్సవం సందర్భంగా బుధవారం సాయంత్రం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో నిర్వహించి జాతీయ పత్రిక దినోత్సవం వేడుకలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మీడియా సభ్యులకు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి జర్నలిస్టులు వారధిగా ఉంటున్నారని కొనియాడారు. సమాజాన్ని చైతన్య పరిచే విధంగా జర్నలిస్టులు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు వాత రాజు దుర్గాప్రసాద్, గౌరవ అధ్యక్షుడు మురళి గౌడ్, కార్యదర్శి శరత్, సభ్యులు రాహుల్ తిరుపతిగౌడ్, విజయ్, నాగేష్, బషీర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

*ముథోల్,ప్రభాతవార్త :*



ముథోల్ మండలంలోని గన్నోర గ్రామానికి చెందిన దాసర దేవన్న, గుంటి పోతన్న ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ జన సమితి ముథోల్ నియోజకవర్గ ఇంచార్జి సర్దార్ వినోద్‌కుమార్ బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఆయన వెంట నాయకులు, తదితరులు ఉన్నారు.

## 12 క్వింటాళ్ల సోయ బస్తాలు చోరీ

*ముథోల్,ప్రభాతవార్త :*



ముథోల్ మండల కేంద్రంలోని ఆర్కే ఫ్యామిలీ రెస్టారెంట్ సమీపంలో బుధవారం రోజున జంబుల రవి అనే రైతుకు చెందిన 12 క్వింటాళ్ల సోయా బస్తాలు గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్ముకోవడానికి సిద్ధంగా ఉంచిన సమయంలోనే చోరీకి గురికావడం వల్ల దాదాపు రూ. 80 వేల వరకు నష్ట కావడంతో ఇబ్బందులు తప్పడం లేదన్నారు. సోయా బస్తాలు చోరీకి గురైన విషయాన్ని స్థానిక ఎస్ఐ తిరుపతి దృష్టికి రైతు తీసుకెళ్లగా స్థలాన్ని చేరుకుని వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలి

*ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :*



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న జిల్లా పోలీస్ కార్యాలయం పనులను త్వరగా పూర్తిచేయాలని రాష్ట్ర డీజీపీ మహేందర్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర హౌజింగ్ కార్పొరేషన్ కోలేటి దామోదర్ డీపీఓ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సంద్భంగా డీజీపి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని డీపీఓ కార్యాలయాలు ఒకే మాధిరిగా ప్రత్యేక ఆకర్షణగా ఉండాలని సీఎం ఆదేశాల మేరకే రూ. 38.5 కోట్ల వ్యయంతో ఈ భవన నిర్మాణాన్ని చేపట్టడంతో పాటు ఎస్పి నివాస గృహం, సెంట్రిగాడ్ నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. వీటి నిర్మాణం తర్వగా పూర్తిచేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను, ఇంజనీరింగ్‌శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి సురేష్‌కుమార్, ఏఎస్పి అడ్మిన్ అచ్చేశ్వర్‌రావు, జిల్లా డీఎస్పీలు శ్రీనివాస్, కరుణాకర్, సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

ముస్తాబాద్, (ప్రభాతవార్త :

మండల ప్రజాపరిషత్‌లో ఎంపీపీ జనగామ శరత్‌రావు అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. చేసిన పనులకు బిల్లులు రాలేవని ఎన్ఆర్ఈజీఎస్ పనులు చేయాలంటేనే భయమైతుందని, కనీసం ట్రాక్టర్‌లో డీజిల్ పోపిద్దామంటే గ్రామపంచాయతీ ఖాతాలో నిధులు లేవని వెంకట్రావుపల్లి సర్పంచ్ అగ్రహారం లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ముస్తాబాద్ సర్పంచ్ గాంధ్ల సుమతి మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణం తీరకముందే కాలపరిమితి పూర్తికాకముందే మళ్లీ లోను మంజూరు చేయిస్తూ వారి గత అప్పును పట్టుకొని మిగతా డబ్బులు ఇవ్వడం వల్ల మహిళలు ఇబ్బందులు పడుతున్నారని నష్టపోతున్నారని అన్నారు. ఏపీఎం జయసుధ సమాధానం ఇస్తూ మాకు టార్గెట్ విధించారని దాన్ని అమలు చేయాల్సిన బాధ్యత మాపై ఉంటుందని మా బాధలు మాకుంటాయని చెప ్పడం గమనార్హం. వచ్చే సీజన్‌లో వ్యవసాయానికి ఎన్ని గంటల కరెంటు ఇస్తారని సభ్యులు ప్రశ్నించగా ఇప్పుడైతే 12 గంటల 45 నిమిషాలు వ్యవసాయానికి కరెంటు ఇస్తున్నామని అప్పటి వరకు పై అధికారుల ఆదేశాల ప్రకారం



ఇస్తామని ఏఈ మహేష్ సభకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇస్తున్నామని చెబు తుంటే మీరు 12 గంటలు కరెంటు ఎలా ఇస్తారని సభ్యులు అడుగగా ఎంపీపీ కలుగ జేసుకొని మధ్యలో కరెంటు ఎటు పోతుందో చెప్పండి అని ఏఈని ప్రశ్నించగా సభలో నవ్వుల వర్షం కురిసింది. ఏఎంసి చైర్మన్ శీలం జానా బాయి మాట్లాడుతూ నా పదవి కాలం వచ్చే నెలలో ముగిసి పోతుందని ఈ సమావేశమే నాకు చివరిదని ఇప్పటివరకు తనకు సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు.

**డిసెంబర్ నెలలోగా అనుకున్న లక్ష్యాలను సాధించాలి**

సభను ఉద్దేశించి ప్రసంగించిన ఎంపీపీ జనగామ శరత్‌రావు మాట్లా డుతూ మన ఊరు మనబడి కార్యక్ర మంలో మొదలైన పనులు త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదే శించారు. మిషన్ భగీరథ పనులు మండ లంలో పూర్తిస్థాయిలో కాక పోవడం ఏంటని ప్రశ్నిస్తూ అధికారులకు చురకలు అంటించారు. డిసెంబర్ నెలలోగా మండలంలో మిషన్ భగీరథకు సంబంధించిన పనులను పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు లే అవుట్‌లను గుర్తించామని పూర్తి స్థాయిలో గుర్తించి వాటిలో అభివృద్ధి పనులు చేసుకుందామని తెలిపారు. ఇప్పుడు సభ్యులు చెప్పిన సమస్యలను అధికారులు నోట్ చేసుకోవాలని మళ్లీ సర్వసభ్య సమావేశంలోగా ఎలాంటి సమస్య లేకుండా ఉండేలా అందరం కలిసికట్టుగా పనిచేద్దామని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుండం నర్సయ్య, ఏఎంసి చైర్మన్ శీలం జనాబాయి, మండల కోఆప్షన్ సభ్యులు శాదుల్ హుస్సేన్, ఎంపిడివో రమాదేవి, మండల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌కు సన్మానం

చందుర్తి, (ప్రభాతవార్త :



వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌గా బిజెపి సీనియర్ నాయకులు మార్త సత్తయ్యను పార్టీ అధిష్టానం మంగళవారం నియమించడంతో చందుర్తి మండల కేంద్రంలో బుధవారం బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ సామాన్య కార్యకర్త నుంచి మార్త సత్తయ్య అంచెలంచెలుగా ఎదిగాడని గుర్తు చేశారు. వేములవాడ నియోజకవర్గంలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరారు. అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ మార్త సత్తయ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవిని అప్పగించడం శుభ పరిణామం అన్నారు. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయుటకు చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుంచి సత్తయ్య పార్టీని బలోపేతం చేయగా అసెంబ్లీ కన్వీనర్‌గా నియమించడం మంచి కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిర్రం తిరుపతి, బిజెపి నాయకులు పొంచెట్టి రాకేష్, వెంకట్‌రెడ్డి, చింతకుంట గంగాధర్, గడ్డికొప్పుల జీవన్, అంబాల శ్రీకాంత్, పెరుక గంగరాజు, రవి, సాగర్, తిరుపతి నాయక్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాగోస బిజెపి భరోసా బైక్ ర్యాలీపై సన్నాహక సమావేశం

గంభీరావుపేట, (ప్రభాతవార్త :



గంభీరావుపేట మండల బిజెపి ఆధ్వర్యంలో ప్రజాగోస బిజెపి భరోసా బైక్ ర్యాలీపై సన్నాహక సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంట అశోక్, జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ ప్రసాద్‌రెడ్డి, సీనియర్ నాయకులు స్వామిరాజ్, రాజుగౌడ్, రవిగౌడ్, వంగా రాజురెడ్డి, వార్డు సభ్యులు రాజిరెడ్డి, జిల్లా నాయకులు శ్రీనివాస్, వర్దగౌడ్, మండల ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, దేవేందర్, ఆంజనేయులు, సర్వోత్తమ్, నాగరాజు, మురళిగౌడ్, ఎల్లం దేవేందర్ యాదవ్, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## టీబీ పేషెంట్లను దత్తత తీసుకున్న అశ్విని హాస్పిటల్ వైద్యులు

గంభీరావుపేట, (ప్రభాతవార్త :



ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా గంభీరావుపేట మండలానికి చెందిన 20 మంది టిబి పేషెంట్లను ఎల్లారెడ్డిపేట అశ్విని ఆసుపత్రి డాక్టర్ సత్యనారాయణస్వామి ఆరు నెలల పాటు పౌష్టికాహారం అందించేందుకు గాను దత్తత తీసుకున్నారు. బుధవారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో 20 మంది క్షయవ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం అందించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ క్షయ వ్యాధితో బాధపడుతున్న వారు మానసికంగా ధైర్యంగా ఉండాలని ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ వ్యాధికి పూర్తిగా ఉచిత చికిత్సతో పాటు ఆరు నెలల పాటు నిక్షయ్ పోషన్ పథకం కింద నెలకు 500 ఇస్తున్నామని, రెండు వారాలు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం లక్షణాలు ఉన్నవారు వెంటనే ప్రభుత్వం వైద్యులు సంప్రదించాలని, శీతాకాలంలో అంటు వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున గ్రామాల్లో ప్రజలు సమూహాంగా ఉన్నప్పుడు ప్రతిఒక్కరూ ఫేస్ మాస్కు ధరించాలన్నారు. రోగులకు సహాయ సహకారాలు అందించిన డాక్టర్ సత్యనారాయణకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీరాములు, ఇంచార్జి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రాజ్యలక్ష్మి, డాక్టర్ సారా, సిహెచ్‌వో రమేష్, సూపర్‌వైజర్స్, టిబి సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ళు చేపట్టాలని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

చందుర్తి, (ప్రభాతవార్త :



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోరుతూ చందుర్తి తహసీల్దార్ కార్యాలయం ముందు రైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా చ ఏపట్టి ఉప తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. రైతు సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు చిలుక పెంటయ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 15 రోజులైనా కొనుగోళ్లు చేపట్టకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. అలాగే మిగతా మండలాల్లో 42 కిలోలకు తూకం వేస్తుండగా చందుర్తి మండలంలో 43 కిలోలకు తూకం వేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. అనంతరం ఉపతహసీల్దార్ గోపాల్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టె ప్రభాకర్, పులి సత్యం, గాజుల సత్తయ్య, మల్లారపు రాజయ్య, వెంకట్‌రెడ్డి, దేవస్వామి తదితరులు ఉన్నారు.

## సకల ప్రాణి రక్షణకై సుదర్శన యాగం

జగిత్యాల టౌన్,(ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో ఏకదశాహ్నిక ఏక కుండాత్మక శ్రీలక్ష్మి నారాయణ సుదర్శన యాగం 7వ రోజు కొనసాగుతుంది. ఈ సందర్భంగా ప్రముఖ పండితులు నంబి విజయ పార్థసారథి మాట్లాడుతూ కార్తీక మాసం పురస్కరించుకొని సకల ప్రాణి రక్షణకై శుభ కళ్యాణ పరంపరకై సకల జనులు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాభివృద్ధి చెందాలని కోరికతో శ్రీ లక్ష్మీనారాయణ సుదర్శన యాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం వేద మంత్రోచ్ఛారణలతో దేవాలయంలో నిర్వహించారు. యాగం తిలకించేందుకు వచ్చిన భక్తులందరికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నంబి రాంగోపాల చార్యులు, నంబి మధుసూదన చార్యులు, నంబి నృసింహా చార్యులు, నంబి విష్ణుస్వామి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతతకు ధ్యానం అవసరం

### గోపాల్ రాజ్ గురూజీ అభిభాషణ

### అభయాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా రుద్రాభిషేకం

జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త :

మానసిక ప్రశాంతత కోసం ధ్యానం, ప్రాణాయామం ఎంతగానో ఉపయోగపడుతాయని బెంగుళూరుకు చెందిన గోపాల్‌రాజ్ గురూజీ అన్నారు. కార్తీక మంగళవారం సందర్భంగా జగిత్యాలలోని శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో గోపాల్ గురూజీ నేతృత్వంలో వేద బ్రహ్మోత్తములు శివుడికి రుద్రాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. మానసిక ప్రశాంతత కోసం ధ్యానం, ప్రాణాయామంలాంటి పద్ధతులను భక్తులు పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. భక్తులు తరచు భక్తులు దేవాలయాలు సందర్శించాలని సూచించారు. భక్తితో దేవుడిని కొలిస్తే అన్ని తానే చూసుకొంటాడని



వివరించారు. శివుడికి అభిషేకం చాలా ఇష్టమని, శివుడు అభిషేక ప్రియుడని భక్తులు పవిత్రంగా ఆయనకు అభిషేకం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బట్టు సుధాకర్, కొత్తపల్లి శ్రీనివాస్, కొత్తపల్లి నాగభూషణం, ఊటూరి ఉమాపతి, బట్టు అరుణ్, బట్టు నితిన్, కేవీఎల్. కృష్ణ, సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# విద్య వ్యవస్థ పటిష్టతకు ప్రభుత్వం కృషి

### జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

విద్య వ్యవస్థ పటిష్టతకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని జగిత్యాల జిల్లా జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ అన్నారు.బుధవారం జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ ఆధీనంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం తరగతులు ప్రారంభించేందుకు జిల్లా పరిషత్ ద్వారా ఆమోదించబడిన అండర్ టేకింగ్ సర్టిఫికేట్స్ సంబంధిత ప్రధానోపాధ్యాయులకు జిల్లా జెడ్పి క్యాంపు కార్యాలయంలో చైర్‌పర్సన్ దావ



వసంతసురేష్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యాభోధన కల్పించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు.నేటి విద్యార్థులను రేపటి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఉపాధ్యా యుడిపై ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు నూతన జిల్లాలను ఏర్పాటు చేసి ఉంచడం పట్ల ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్‌రావుకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో జెడ్పి సీఈవో రామాను జాచార్యులు, ప్రధానోపాధ్యాయులు స్కూల్ కమిటీ చైర్మన్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపన్యానస పోటీలు భాషా కౌశల్యాన్ని, నాయకత్వ లక్ష్యాలను పెంపొందిస్తాయి

### - జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఉప న్యాస పోటీలు విద్యార్థుల్లో భాషా కౌశల్యాన్ని, నాయకత్వ లక్ష్యాలను పెంపొందిస్తాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ అన్నారు. బుధవారం అమర్ చంద్ కల్యాణ మండపంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలలో భాగంగా నిర్వహించిన మూడవ రోజు కార్యక్రమాలలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ పాల్గొని, చదువుల తల్లి సరస్వతి మాత చిత్ర పటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపన్యాస పోటీలు విద్యార్థులలో బాషా కౌశల్యాన్ని, నాయకత్వ లక్ష్యాలను పెంపొందించేందుకు ఎంతగానో దోహద పడుతాయని అన్నారు. గ్రంథ పఠనం ద్వారా విప్లవ భావాలకు బీజం పడిందని, అణిచివేత ధోరణి నుంచి హక్కుల సాధన కోసం, ఉద్యమాల ద్వారా అటు భారత దేశ స్వాతంత్రానికి, ఇటు తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్ర వహించాయని అన్నారు. అనంతరం పఠనాశక్తి పెంపొంది ంచేందుకు యువతపై సెల్ ఫోన్ల ప్రభావం అనే అంశాలపై ఉప న్యాస పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ప్రభుత్వ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు టి శ్రీనివాస్, సిహెచ్, ఆగయ్య, లక్ష్మి నారాయణలు, న్యాయ



నిర్ణేతలుగా వ్యవహరించగా ఉపాధ్యా యులు కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సిఆర్‌పిలు బాలసాని వెంకటేశం, కుంబాల సుధాకర్, తిరుపతి, గ్రంథాలయ జూనియర్ అసిస్టెంట్ మొహమ్మద్ గఫార్, సిబ్బంది యూనుస ఖాద్రి, వై.మౌళి, సిహెచ్.స్వరూపతోపాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి అందజేసిన జడ్పి చైర్మన్

ముత్తారం, ప్రభాతవార్త.



మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన అక్కల రజిత అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రి చికిత్స పొందు తున్నారు. అయితే ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం పరిస్థితిని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధుకు ఎంపిటిసి అల్లం తిరుపతి తెలియజేయగా, వైద్య ఖర్చుల నిమిత్తం సిఎంఆర్‌ఎఫ్ ద్వారా 2.50లక్షల రూపాయలను ఎల్‌ఓసి కింద మంజూరు చేయించారు. ఈ మేరకు హైదరాబాద్‌లో అక్కల రజిత సోదరుడు రావుల శేఖర్‌కు స్వయంగా ఎల్‌ఓసిని జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మంగళవారం అందజేశారు. విషయం తెలియజేయగా తక్షణమే స్పందించి సిఎంఆర్‌ఎఫ్ ద్వారా వైద్య ఖర్చులకు ఎల్‌ఓసి మంజూరు చేయడం పట్ల జడ్పి చైర్మన్‌కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కట్కూరి ప్రశాంత్ (22) అనే యువకుడు బుధవారం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... ప్రశాంత్ ఆటో నడుపుతూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. ప్రశాంత్ తల్లిదండ్రులు విడాకులు తీసుకొని ఎవరికి వారే జీవిస్తున్నారు. 15 సంవత్సరాల నుండి వేర్వేరుగా ఉంటున్న తల్లిదండ్రులు కలిసి ఉండాలని ప్రశాంత్ అమ్మమ్మ ద్వారా తల్లిని కోరగా తల్లి నాగవ్వ కలిసి ఉండటానికి నిరాకరించడంతో మనస్తాపానికి గురై ప్రశాంత్ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రశాంత్ ఆత్మహత్య విషయాన్ని గ్రామ సర్పంచి అంచ సుమ శ్రీహర్‌రెడ్డి పోలీసులకు సమాచారం అందించారు. శాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్ అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన కొమ్మునవేన స్వప్నకు 22వేల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్ మంజూరు అయ్యింది. ఇటీవల ఆమె అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స చేయించుకొని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకుంది. దీంతో చెక్ మంజూరు కాగా జడ్పి చైర్మన్ ఆదేశాలతో మాజీ ఎంపిపి, రైతు బంధు మండల సమితి అధ్యక్షులు అత్తె చంద్రమౌళి స్వప్నకు బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో చెక్‌ను అందించారు. కార్యక్రమంలో ఎంపిటిసి ఒద్ది తిరుమల తిరుపతి, వార్డు సభ్యులు కాసిపేట ఐలమ్మ మధునయ్య, చిలువేరి నరేష్, తెరాసా గ్రామ శాఖ అధ్యక్షులు మాదాసి రమేష్, కన్వీనర్ బర్ల కొమురయ్య, తెరాసా నాయకులు బర్ల సది, అగ్గిమల్ల కొమురయ్య తదితరులున్నారు.

## 5వ స్టేట్ లెవల్ రగ్బీ గేమ్స్‌లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఇటీవల మెదక్ జిల్లాలో నిర్వహించిన 5వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అండర్ 14 రగ్బీ టోర్నమెంట్‌లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గాయత్రి విదాయ సంస్థ చైర్మన అల్లెంకి శ్రీనివాస్ పోటీల్లో పాల్గొన్న వెంకట మాధవ్, మహాలక్ష్మి, సాహితి, ప్రియ, సమన్విత, రుహిక, అక్షయ, వెన్నెలలకు ప్రశంసా పత్రాలు అందజేసి వారిని అభినందించారు. అనంతరం కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, రజీయుద్దీన్, పిఇటి నవీన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాల్మీకి బోయలకు ఉద్యోగ సంఘాల సంఘీభావం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



వాల్మీకి బోయలను ఎస్టీలో చేర్చాలంటూ గత కొన్ని రోజులుగా నిరసన దీక్షలను చేపట్టిన వారికి ఉద్యోగ సంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించారు.బుధవారం మల్యాల మండలం పోతారం గ్రామానికి చెందిన వాల్మీకి బోయలు దీక్షలో పాల్గొన్నారు.వాల్మీకీ బోయల జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గరిగంటి రవి ఆధ్వర్యంలో ఉద్యోగులు దీక్షా పరులకు మద్దతు ప్రకటించారు.అసెంబ్లీ సీతాకాల సమావేశంలో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చుతూ ప్రభుత్వం తీర్మానాన్ని చేసి కేంద్రానికి పంపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యుడు సుంచుల నర్సయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి కోరి నర్సయ్య,సీనియర్ నాయకులు మనుగు అంజయ్య,వెనుకు మల్లేష్,మండ్ల రాజేశం,అన్నపు మహేంధర్,పెనుకుల మనోహర్,కుడికెల్ల లక్ష్మినారాయణ,తాటికొండ రమేష్,రాజేశ్,పొగరాజేశం,వేణు,శ్రీనివాస్,రవి మహిళలు పాల్గొన్నారు.

## డిసిపిని మర్యాదపూర్వకంగా కలిసి సమతా ఫౌండేషన్ సభ్యులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ తమ సభ్యులతో పెద్దపల్లి డిసిపి చెన్నూరి రూపేష్‌ను జిల్లా కేంద్రంలోని డిసిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిసిపి భారత రాజ్యాంగ పుస్తకంతోపాటు పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 1924లో స్థాపించిన సమతా సైనిక్ దళ్ సంస్థలో తాము పని చేస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని అన్నారు. భవిష్యత్‌లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌తోపాటు మహానీయుల అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సులకు రావాలని ఆహ్వానించారు. అందుకు స్పందించిన డిసిపి రూపేష్ తమవంతు సహాయ, సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యులు దుర్గం విశ్వనాథ్, మనోజ్ పటేల్ తదితరులున్నారు

## ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ఈ నెల 13వ తేదీన ఎంపిటిసి గడ్డం రణధీర్‌రెడ్డి ఇదే గ్రామానికి చెందిన లింగంపల్లి బాబును కులం పేరుతో దూషించాడని చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా బుధవారం వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి గ్రామపంచాయతీ ఆవరణలో విచారణ చేపట్టారు. బాబు ఫిర్యాదు మేరకు రణధీర్‌రెడ్డిపై కేసు నమోదు కాగా ఇందులో సాక్ష్యులను డీఎస్పీ విచారించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సీఐ శ్రీలత, ఎస్ఐ జిల్లెల రమేష్ పాల్గొన్నారు.

# శాంతి భద్రతల రక్షణ దిశగా పోలీసు శాఖ పటిష్టం

మొదటి పేజీ తరువాయి...

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజల సంక్షేమ, శాంతి భద్రతల రక్షణ దిశగా ప్రభుత్వం పోలీసు శాఖను పటిష్ట పరచడం జరుగుతుందని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహముద్ అలీ అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్‌నగర్ పట్టణంలోని రాష్ట్ర అటవీ,పర్యావరణ, న్యాయ,దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, డీజిపి మహేందర్‌రెడ్డి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్త, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్‌పి సురేష్ కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ కోవలక్ష్మి, ఆసిఫాబాద్, సిర్పూర్ శాసనసభ్యులు ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప, జిల్లా అధికారులతో కలిసి పర్యటించారు. జిల్లాలోని కాగజ్‌నగర్ రూరల్ పోలీస్‌స్టేషన్‌తో పాటు రూరల్ సీఐ కార్యాలయము, రెబ్బెన, వాంకిడి, పెంచికల్‌పేట, చింతలమానేపల్లి, కౌటాలలో రూ. 12.50 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్‌లను ప్రారంభించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో జైనూర్, లింగాపూర్, సిర్పూర్ యు నిర్మించుటకు ప్రభుత్వం తరపున రూ. 7.50 కోట్ల నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. అనంతరం జూనియన్ కళాశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నిత్యాన్నదాన సత్రాన్ని సందర్శించారు. కాగజ్‌నగర్ మండలం చింతగూడ గ్రామ సమీపంలో నిర్మించిన మైనార్టీ రెసిడెన్సియల్ పాఠశాలను ప్రారంభించారు. వర్షాల కారణంగా ఇటీవల దెబ్బతిన్న అందవెల్లి వంతెనను పరిశీలించారు. ఈ వంతెన దెబ్బతినడంతో దహెగాం ంమడలంలోని 42 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోగా తాత్కాలిక ఏర్పాట్లు చేసి పునరుద్ధరించడం జరిగిందన్నారు. వంతెనపై పూర్తి నివేదిక అందిన తర్వాత మరమ్మతులు లేదా నూతన వంతెన ఏర్పాటు నిర్మాణంపై పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల మాన, ప్రాణ రక్షణ కొరకు 10 లక్షల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని,



ప్రజలు సుఖ సంతోషాలతో జీవించడానికి పోలీసు శాఖను పటిష్టం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పోలీసు శాఖ అన్ని వసతులు కల్పించడం జరిగిందని రాష్ట్రంలో ఎక్కడైనా అవాంచనీయ సంఘటనలు జరిగిన సమయంలో వెంటనే పోలీసు శృఖను అప్రమత్తం చేసే దిశగా చర్యలు చేపట్టడం జరిగిందని, దేశంలోని తెలంగాణ పోలీస్ భేష్ అనిపించుకుంటున్నారని తెలిపారు. పోలీసు శాఖ అభివృద్ధి విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు విజన్ చాలా బాగుందని అన్నారు దాదాపు 600 కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునికి కెమెరాల ద్వారా రాష్ట్రంలో జరిగే ప్రతి అంశాన్ని కనిపెట్టడం జరుగుతుందని మహిళలు, యువతులు, బాలికల రక్షణ కొరకు ఏర్పాటు చేసిన షీటీమ్స్ చాలా బాగా పనిచేస్తున్నాయని, ప్రజల రక్షణ విషయంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఎంతో గొప్పదని, 65 సంవత్సరాలుగా జరగని అభివృద్ధి 8 సంవత్సరాలలో సాధించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో దేశం అభివీద్ధి చెందాలంటే విద్యారంగంలో రాణించాలని, రాష్ట్రంలోని బాల బాలికలందరికి



విద్యను అందించడం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ ప్రక్రియలో భాగంగా రాష్ట్రంలో దాదాపు 1000 కళాశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పాఠశాలలో అన్ని రకాల మౌళిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని 220 గురుకుల పాఠశాలలు వచ్చాయని, కాగజ్‌నగర్‌లో 36 కోట్ల రూపాయల రెండు మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలలను ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ సిర్పూర్ కాగితపు మిల్లు అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేశ్వారని, పూర్వ వైభవం తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చేపట్టిన రైతుబంధు, రైతు భీమా పథకాలతో రైతులు వ్యవసాయంపై మరింత మక్కువ చూపుతున్నారని అన్నారు. వృద్ధులు, దివ్యాంగులు,వితంతువులతో పాటు ఒంటరి మహిళలకు సైతం పెన్షన్ సౌకర్యం కల్పించి ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. కాగజ్‌నగర్‌లోని ప్రభుత్వ, జూనియన్, డిగ్రీ కళాశాలలో ఏడు సంవత్సరాలుగా విద్యార్థులకు స్థానిక ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తన సొంత నిధులతో మధ్యాహ్న భోజన పథకం అందించడంతో పాటు ప్రతిరోజు అన్నదాన సత్రంలో 2 వేల మందికి మధ్యాహ్న భోజనం అభినందనీమని అన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తీరని ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితుల కథ

మొదటి పేజీ తరువాయి...




అందులో ఒక కార్మికుడు మృతి చెందాడు. ఈ ఆందోళనలు, ఆత్మహత్య యత్నాలు తాత్కలికంగా నిలిపి వేయాలని ఆలోచించిన దళారులు ప్రమేయంతో స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఒక అఖిల పక్షం కమిటీ ఏర్పాటు చేశారు. ఈ అఖిల పక్షం కమిటీలో టిఆర్ఎస్, కాంగ్రెస్, భాజాపా, సిపిఐ, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ తదితర పార్టీల సభ్యులుగా ఒక కమిటీ ఏర్పాటు చేశారు. దాదాపుగా రెండు నెలల పాటు ఈ కమిటీ కూడా దళితులను గుర్తించి వారితో సమావేశాలు నిర్వహించారు. ఒక దశలో మొదటి విడతగా ఇద్దరు సబ్ కాంట్రాక్టర్లు అయిన గోపగాని మోహన్ గౌడ్, గుండు రాజులత సమగ్రంగా చర్చించి ఎంత మంది నుంచి డబ్బులు ఎంతెంత వసూలు చేశారని ఆరా తీయగా, అందులో వీరు వసూలు చేయడంతోపాటు అందులో నుంచి పెద్ద మొత్తంలో డబ్బు కూడా ఈ ప్రాంతంలోని ప్రముఖ నాయకులకు కూడా లక్షల రూపాయలు ముట్ట చెప్పినట్లు తెలిపారు. దాదాపు ప్రముఖులు అనుకునే వారందరికీ ఇచ్చినట్లు ఆ అఖిల పక్షం కమిటీ నాయకులు సూచనప్రాయంగా చెప్పారు. అయితే వారి వివరాలు మాత్రం తరువాత దశలో చెప్పుతామని వెల్లడించారు. అంతకు ముందు ఒక కార్మికుడు ఆత్మహత్య చేసుకొని మృతి చెందడంతో అప్పుడు తప్పనిసరిగా కేసు నమోదు చేయాల్సి రావడంతో పోలీసులు నలుగురు వ్యక్తులపై కేసు కూడా నమోదు చేశారు. అందులో ఇద్దరు సబ్ కాంట్రాక్టర్లు అయిన మోహన్ గౌడ్, గుండు రాజులు ఇద్దరు మృతుని నుంచి వసూలు చేసిన, మరో ఇద్దరు సైలెంట్ పైరవీకారులపై కూడా కేసులు నమోదు చేసి రిమాండ్ చేశారు. ఇదంతా ఇలా ఉండగా బెయిల్ మీద వచ్చిన ఇద్దరు సబ్ కాంట్రాక్టర్లు గుండు రాజు, మోహన్ గౌడ్‌లను బాధితుల నుంచి వసూలు చేసిన కొంత మొత్తం అంటే ఆరు కోట్ల రూపాయలు చెల్లించాలని నిర్ణయించారు. తీర సమయానికి అందులో ఎవరు ఇస్తున్నారు, ఎవ్వరు ఇవ్వడానికి అడ్డ పడుతున్నారో స్పష్టంగా తెలియదు. అయితే ఈ ఆరు కోట్ల రూపాయలకు బదులుగా 50లక్షల రూపాయలు మాత్రం మొదటి దశలో 17 మంది బాధితులకు పంపిణీ చేసినట్లు అఖిల పక్షం కమిటీ తెలిపారు. ఇక ఆతరువాత ఆ అఖిల పక్షం కమిటీ సభ్యులు కూడా కమిటీ నుంచి వైదొలిగినట్లు ప్రకటించారు. మిగిలిన కమిటీ సభ్యులు కూడా పని చేశారు. ఆ తరువాత ఎంత మందికి ఎన్ని డబ్బులు ఇచ్చినట్లు వివరాలు తెలియజేయాల్సి ఉంది. దాదాపు 350 మంది బాధితులను ఇందుకు సంబంధించిన ఒక 70 నుంచి 80 మంది దళారులు, ఇందులో కొందరు సైలెంట్ పైరవీకారులు ఇదంతా ఒడవని కథగా తయారైంది. అఖిల పక్షం నుంచి బయటకు వచ్చిన సిపిఐ, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ వారు మాత్రం బాధితులకు న్యాయం చేస్తామని ప్రకటించారు. ఈ మేరకు కొందరు బాధితులతో సమావేశాలు నిర్వహించి తిరిగి ఆందోళన కార్యక్రమాలు చేయడానికి సిద్ధం అవుతున్నారు.

# అనుమతి లేని వెంచర్లపై కొరడా

**- జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో ఎలాంటి అనుమతి లేని వెంచర్లపై రెవెన్యూ అధికారులు కొరడా జులిపించారు. జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ అలీ ఆదేశాల మేరకు బుధవారం ఆర్డీవో లోకేశ్వర్‌రావు, తహసిల్దార్ చంద్రశేఖర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఆఫీసర్ల బృంధం వెంచర్ల హద్దులు, అక్రమ కట్టడాలను కూల్చివేశారు. గడ్డెన్న ప్రాజెక్టు సమీపంలో ఉన్న వెంచర్ హద్దులను తొలగించి సుద్ధవాగు పరివాహక ప్రాంతంలో అక్రమ కట్టడాన్ని జేసీబీతో కూల్చివేశారు. వెంచర్లకు డిటిసిపి, నాలా పర్మిషన్ లేకపోవడంతో తొలగించినట్లు ఆఫీసర్లు పేర్కొన్నారు. అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా భైంసాలో మొత్తం 21 వెంచర్లకు అనుమతులు లేవని, ఇప్పటి వరకు 4 వెంచర్ల హద్దులు తొలగించినట్లు తెలిపారు. దశలవారీగా మిగతా వెంచర్లపై చర్యలు తీసుకఉంటామని చెప్పారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**- రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి - సింగిల్విండో చైర్మన్ తన్నీరు బాపురావు**



ముస్తాబాద్, ప్రభాతవార్త : మండలంలోని పోతుగల్ సింగిల్విండో పరిధిలో ధాన్యం కొనుగోలు జరుపుతున్న గూడూరు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. సింగిల్విండో చైర్మన్ తన్నీరు బాపురావు రైతులతో మాట్లాడి ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సిఈవో కృష్ణకు సెంటర్ నిర్వాహకులకు తెలిపారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్ పలు రైస్ మిల్లులో తనిఖీలు నిర్వహించి స్టాకు వివరాలను ధాన్యం దిగుమతి చేసుకుంటున్న తీరును పరిశీలించి రైతులకు తాలు, తరుగు పేరుతో కోతలు విధించవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఎం హరికృష్ణ, సివిల సప్లయ్ అధికారి జితేందర్, ఎంపిటిసి కె.బాలకిషన్ ఉన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు

**- ధాన్యం కేంద్రాలను తనిఖీ చేసిన ఆడిషనల్ కలెక్టర్**

**కోనరావుపే,ప్రభాతవార్త:** వరి ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఆడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్ అన్నారు. బుధవారం కోనరావుపేట మండలంలోని నాగారం, కనగర్తి గ్రామాల్లో ఉన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు.అదేవిధంగా నాగారంలోని సర్వసతి రైస్ మిల్లును సైతం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాలకు తెచ్చిన ధాన్యంను తూకం వేయడంలో తరుగు పేరిట అధికంగా తూకం వేయవద్దన్నారు. కాంటాలు పెట్టుడంతో స్పీడ్ చేయాలనీ, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహకులు ఏర్పాట్లు చేయాలన్నారు. తూకాల్లో జాప్యం చేస్తే సంబంధిత అధికారుల పై చర్యలు తప్పవన్నారు. ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని, రైతులు ఆధైర్యపడోద్దన్నారు. రైస్ మిల్లర్లు మాత్రం తరుగు పేరిట రైతులకు కటింగ్ పేరిట తీసుకోవద్దన్నారు. ఆయన వెంట జిల్లా రవాణాశాఖ అధికారి కొండల్‌రావు, అధికారులు ఉన్నారు.



